Issued on 16-2-'59



Volume XIX
No. 5

28th November, 1958.
(Friday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

NOTE: *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fifth day of the Eighth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 28th November, 1958

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : కడమ్ ప్రాజెక్టు గురించి 8 వ తేదీన చెబుతామన్నారు. కాబట్టి దానిని మూడవ తేదీకి వాయిదా వేశాను. కడమ్ ప్రాజెక్టు దెబ్బ తినడంవలన కలిగిన నష్టంగురించి చెప్పమని శ్రీ బి శ్రీరామమూర్తిగారు అడిగినారు.

(Pause)

మిస్టర్ స్పీకర్ : 10 మేకలు, ఒక కంచె కొట్టుకపోయాయని ఒక గౌరవ సభ్యులు adjournment motion ఇచ్చారు. "ఒక ఆసామీ తాలూకు 50 మేకలు, 10 గొఱ్ఱెలు కొట్టుకుపోయా"యని adjournment motion అంటే ఎట్లా ? It is too ridiculous. కాబట్టి కొట్టేస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం - రిజర్వుడు) : అది adjournment motion కాదు. మామూలుగా మంత్రిగారి దృష్టికి తేవాలనే అభిప్రాయంతో ఇవ్వబడింది.

మిస్టర్ స్పీకర్ : 10 మేకలకే మంత్రిగారి దృష్టికి ఎందుకు ? It is too small. కాబట్టి disallow చేస్తున్నాను.

* శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం జనరల్) : అధ్యక్షా, ఇంతసేపూ ఒక privilege motion గురించి చర్చ జరిగింది కాబట్టి మాకు ఒక సందేహం వచ్చింది. ఒక శాసనసభ్యుడు తన విద్యుక్తధర్మాన్ని సక్రమంగా నిర్వహిస్తుండగా ఒక officer వచ్చి తనకు అంత అనుకూలంగా ఉండలేదని 'that M. L A. is a mad cap' అని అన్నప్పుడు అది breach of privilege క్రిందకు వస్తుందా ?

మిస్టర్ స్పీకర్ : ఆ విషయం నా దగ్గరకువస్తే అప్పుడు నేను దానిని చదివి నా ruling ఇస్తాను.

Sri K. Brahmananda Reddy : Legislature is not a moot assembly.

MOTION RE : BREACH OF PRIVILEGE

మిస్టర్ స్పీకర్ : నా దగ్గర ఒక privilege motion ఉన్నది. నేనే ruling ఇస్తున్నాను, కనుక ఎవ్వరూ interrupt చేయవద్దు అని చెబుతున్నాను.

(*Sri G. Latchanna rose in his seat.*)

Mr. Speaker: The hon. Member will please sit down. I am not calling him. I have myself said that I am not giving permission for the motion to be moved.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అది privilege motion గా వస్తుందో ; రాదో చెప్పుకొనే అవకాశం ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ : ఇవ్వను. I have already given a ruling

శ్రీ జి. లచ్చన్న : అసలు అది privilege అవుతుందో, కాదో చెప్పుకో డానికి తమరు అవకాశంఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : అవసరమైతే ఇస్తాను. ఈ సభయొక్క ఒక గౌరవ సభ్యులు—వారు మంత్రిఅయితే నాకేమి, కాకపోతే నాకేమి—మామూలుగా ఒక పల్లెటూరికి వెళ్ళి "ప్రకాశం మంత్రివర్గాన్ని పడగొట్టినవారంతా దుష్టులు, దుర్మార్గులు" అని అన్నారట. ప్రకాశం గవర్నమెంటు 1947 లో పడిపోయిన దానికి సంబంధించినదో, లేక 1954 లో పడిపోయినదానికి సంబంధించినదో ఇందులో వివరంగాలేదు. ఆ మంత్రివర్గ పతనానికి కారకులైనవారి పేరులు ఏమీలేవు. ప్రకాశంప్రభుత్వాన్ని పడగొట్టినవారిని గురించే చెప్పారుకాని ప్రత్యే కించి ఈ సభలోని మెంబరులనుగురించి కాదు. It is too general. I cannot allow the privilege motion. ఆ విధంగా general terms లో ఏ విమర్శనైనా చేసినపుడు దానిని అంగీకరించరాదని ఇదివరకు ఒక రూలింగ్ ఉన్నది.

A question of privilege was raised in the House of Commons on the 21st June, 1954 when Sir Herbert William, a Conservative Member, drew the attention of the Chair to the report of a speech by Mr. Emanual Shinwell, Socialist M. P., published in the 'Daily Mail.' Mr. Shinwell was reported to have said :"...it (an election) would be an opportunity to 'get rid of the crazy Tories-the wretches, the rascals, the rapscallions'."

అది privilege issue క్రిందకు రాదని ఆ స్పీకరుగారు అన్నారు. అప్పటి కింకా టోరీలు అధికారంలో ఉండనే ఉన్నారు.

1954 లో ఇంగ్లండులో టోరీలు అధికారంలో ఉన్నారు. ఆ సంవత్సరం లోనే వారినందరినీ ఒక సోషలిస్టు సభ్యుడు rascals అని తిట్టినాడట.

The ruling of the Speaker of the House of Commons was :

"My view of it is that hard words used against persons and parties are dealt with, if necessary, by the law of defamation, which includes both oral and written words. It is only where the House as a whole is affected by the words that a question of privilege may arise."

ఇది 1947 నాటి విషయం అయితే 11 ఏళ్ళ క్రిందటిది. 1954 నవంబరు నాటి విషయం అయితే 4 ఏళ్ళ క్రిందటిది అవుతుంది. ప్రకాశంమంత్రివర్గాన్ని పడగొట్టినవిషయం ఈమధ్య జరిగినదికాదు.

ప్రథమంగా ఆ దుర్భాష ఒక particular member కు refer కావాలి. ఇంతవరకు అది జరుగలేదు అది సభ్యులకుద్దేశించబడినదేమో తెలియదు. May's Parliamentary Practice ప్రకారం 'ఫలానా సభ్యుడు సభకు వస్తూంటే దోవలో ఎవరో అడ్డుపడ్డారనిగాని, ఆ సభ్యుని విధినిర్వహణను ఆటంకపరచారనిగాని' ఉంటేనే అది privilege issue అవుతుంది. మామూలుగా వీధులలోగాని, బహిరంగసభలలోగాని తిట్టుకోవడం అయితే Civil Courts, Criminal Courts వున్నాయి. The abusive language should have the effect of preventing a member from discharging his duty to the whole House, now, or should be intended to have such effect.

(శ్రీ) లచ్చన్నగారు ఈ విషయం ఆలోచించకుండా తీర్మానం ఇచ్చారు.

శ్రీ జి. లచ్చన్న : ప్రకాశంగవర్నమెంటుమీద విశ్వాసరాహిత్యతీర్మానము move చేసినది ఒక వ్యక్తే. కాబట్టి 'దుష్టుడు, దుర్మార్గుడు' అనేది ఆ వ్యక్తికే సంబంధిస్తుంది.

మిస్టర్ స్పీకర్ : అసెంబ్లీలో pass అయిన no-confidence motion అని యీ సందర్భంలో పేర్కొనబడలేదు.

శ్రీ జి. లచ్చన్న : 13 మాసాలపాటు బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని నడిపించిన ప్రకాశంగవర్నమెంటును పడగొట్టడ మనేది అసెంబ్లీలోనే జరిగింది.

మిస్టర్ స్పీకర్ : 13 మాసాలనేమాటకూడా ఇందులో లేదు. ఎప్పుడు పడగొట్టినారో, ఎవరు పడగొట్టినారో వివరించలేదు.

శ్రీ జి. లచ్చన్న : ఎప్పుడు, ఎవరు పడగొట్టినారనేది యీ అసెంబ్లీకి సంబంధించినదే. ఆంధ్ర అసెంబ్లీకి యీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ continuation అవుతుంది. ఆ అసెంబ్లీ వేరు, యీ అసెంబ్లీ వేరు అని మీరు వ్యాఖ్యానించడానికి అవకాశం లేదని విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker: I shall read out an extract of the motion. One reason for the motion is that an hon. Member was reported to have said: "We have to question the 'Dushtulu and Durmargulu' responsible for bringing down the Prakasam Ministry......"

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ) : On a point of order, Sir. M. L. As. బయట ఏవో తగవులుపడతాము, దానికి స్పీకరుగారికి పూచీ ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్ : అట్టి తగవులతో 99% వరకూ సంబంధంలేదు. కాని, ఒక particular member యీ అసెంబ్లీకి వస్తుండగా దారిలో ఎవరైనా బెదిరించి అడ్డగించినట్లయితే—(నీవు Cow Slaughter Bill కు againstగా వోటు చేస్తావా 'rascal' ! అని పట్టుకోవడంవంటి పనులు చేస్తే) ఒక శాసనసభ్యుడు తనవిద్యుక్తధర్మాలను నిర్వహించకుండా obstruct చేస్తే అది privilege issue అవుతుంది. లేకపోతే privilege issue కాదు.

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, అసెంబ్లీ మెంబర్సుకు statutory గా ఉన్న right ను గురించి clarify చేయనివ్వండి. నేను facts లోకి వెళ్ళిపోతానని భయపడకండి, నేను వెళ్ళను.

మిస్టర్ స్పీకర్: "దుష్టులు, దుర్మార్గులు" అనేవి మామూలుగా ఉంటున్న తిట్లే. మీరు facts లోకి వెళ్ళిపోతారనే భయంకూడా లేదు. ప్రకాశంమంత్రి వర్గాన్ని పడగొట్టడమనేది పాత వ్యవహారం.

శ్రీ జి. లచ్చన్న : ఈ అసెంబ్లీలో ఒక సభ్యుడు తనకు statutory right గా వచ్చిన duty ని నిర్వహిస్తున్నప్పుడు...

మిస్టర్ స్పీకర్ : ఈ అసెంబ్లీ కాదు. అది పోయింది. గవర్నరుగారు రద్దు చేశారు మళ్ళీ కొత్త అసెంబ్లీ వచ్చింది.

శ్రీ జి. లచ్చన్న : ఆ అసెంబ్లీకి continuation యీ అసెంబ్లీ. శాసనసభలో ఒక సభ్యుడు తనకు Statutory right గా ఏర్పడిన ఒక duty ని discharge చేస్తే ....

మిస్టర్ స్పీకర్ : ఎప్పుడు ?

శ్రీ జి. లచ్చన్న : తమరు మధ్యలో interrupt చేయవద్దని నా మనవి. ఒక duty ని తాను discharge చేసినప్పుడు......దానిని దూషించడం privilege అవుతుందా ? కాదా ? ఈ విషయాన్ని తాము clarify చేయండి.

మిస్టర్ స్పీకర్ : "They are rascals"— అంటే కూడా అక్కడ privilege కి భంగంకాదు అన్నారు అటువంటి పరిస్థితులలో నేనేమిచేయను?

శ్రీ జి. లచ్చన్న : ఎవరో అన్నారని తమరేమీ చేయనక్కర్లేదు.

మిస్టర్ స్పీకర్ : నేను 'House of Commons' ను follow కావలసిన వాడిని.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, తమ అభిప్రాయం తెలిపే ముందు దయచేసి నేను చెప్పేది కూడా వినండి.

ఇంతకుముందు తమరు House of Commons లోని స్పీకర్ గారి రూలింగును కొంతవరకు ఉదహరించారు. ఈమధ్య పార్లమెంటులో చర్చకు వచ్చినపుడు ఒక విషయంపై స్పీకరుగారి రూలింగ్ నేను చదివాను. ఒకవేళ Indian Parliamentary Practice లో అట్టిది లేకపోయినట్లయితే House of Commons నుండి quote చేసుకోవడం సమంజస మవుతుంది. అవసరం కూడా అవుతుంది. నిన్ననే పార్లమెంటులో ప్రివిలేజెస్ విషయం వచ్చింది.

"కేరళరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీనంబూద్రిపాద్ మీద కొంతమంది సభ్యులు ఒక privilege motion తీసుకువచ్చారు. ఆ విషయమై హోంశాఖామంత్రి శ్రీ పంత్ గారికి టెలిగ్రాం యివ్వడం జరిగింది" అని ఒక పత్రిక ప్రకటించింది. టెలిగ్రాం కాపీ మాత్రం House ముందు పెట్టబడలేదు. ఆ పత్రికా ప్రకటనను ఆధారం చేసుకొని కొంతమంది సభ్యులు పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ 'slanders' అనే పదం దురుద్దేశంతో వుపయోగించారని, breach of privilege క్రింద వస్తుందని, అసలు సభ్యుని మీద అభాండం వేశారని ఆపాదిస్తేనే అది House కు breach of privilege అవుతుందేమో పరిశీలించవలెనని సభ్యులుకోరగాపార్లమెంటుఅధ్యక్షులు privileges committee కి refer చేశారు. దానిని privileges committee కి పంపించారా, లేదా అనేది House యొక్క యిష్టమనుకోండి. 'Wretches', 'rascals' అనుకోవడం బ్రిటిషువారికి అలవాటు కావచ్చు. అక్కడి సంప్రదాయం ప్రకారం అది breach of privilege క్రిందకు రాదని వారు రూలింగ్ యిచ్చి ఉండవచ్చు. మన పార్లమెంటు సాంప్రదాయం ప్రకారం, భారతీయ సత్సాంప్రదాయం ప్రకారం మనం నడుచుకోవలసి వుంటుంది. ప్రస్తుతం ఇక్కడ సభ్యులుగావున్న ఒకరిమీద ముఖాముఖిగాకాని, లేదా మరొకవిధంగాగాని 'ప్రకాశంగారి ప్రభుత్వాన్ని 18 మాసాల్లో...'

మిస్టర్ స్పీకర్ : 18 మాసాలని లేదు.

శ్రీ పి. సుందరయ్య : ఆమాట లేకపోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : 'Preventing by threat' అనేది ఉండాలి.

శ్రీ పి. సుందరయ్య : 'ప్రభుత్వాన్ని పడగొట్టినవారిని జాగ్రత్తగా చూడాలనో, లేక ఆ దుష్టులకు స్థానం లేకుండా చేయాలనో అన్నపుడు అది కూడా బెదిరించే అవుతుంది. పార్లమెంటులో ఇట్టి దానిని privileges committee కి refer చేయాలని తీర్మానించడం జరిగింది. దానిప్రకారం చూచినప్పుడు యిప్పుడు మనముందున్న సమస్య ఎన్నో రెట్లు సీరియస్‌గా కనిపిస్తున్నది. అందువలన దీనిని privileges committee కి తప్పకుండా refer చేయవలయునని నా అభిప్రాయం.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి (ఎమ్మిగనూర్-జనరల్) : On a point of order, Sir, శాసనసభ రూల్సులో ఈ విషయం clear గా వున్నది. శ్రీ సుందరయ్యగారు చెప్పినదానికి, దీనికి ఏమీ సంబంధంలేదు Rule 176 (ii) of our Assembly Rules stipulates 'that the question shall be restricted to a specific matter of recent occurrence.'

పార్లమెంటులో చర్చించినది ఈ మధ్యనే జరిగినదానిని గురించి, కాని ప్రస్తుతం మన ఎదుటవున్న విషయం మాత్రం ఎప్పుడో జరిగింది. మీ రూలింగ్ చాలా ఉత్తమమైనది. ఒకవేళ మీరు consent యివ్వకపోయినా దానిని అసెంబ్లీకి తేవడానికి మీకు అధికారముంది. ఇది శాసనసభలోనే నిర్ణయించుకొనే విషయం. ఆవిధంగా చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న : ఇది మొన్న సెప్టెంబరు 13 వ తేదీని జరిగింది. ఆ తరువాత జరుగుతున్న శాసనసభ ప్రథమ సమావేశమిది. ఏదైనా ఒక event జరిగిన తరువాత సమావేశమయ్యే శాసనసభ సమావేశములకు సంబంధించినంత వరకు ఆ event 'recent occurrence' గానే పరిగణించవలసిఉంటుంది. గౌరవ సభ్యులు దీనిని పాతకథక్రింద, కాలదోషం పట్టినదాని విధంగా ఆలోచిస్తున్నారేమో తెలియదు. అందువలన యిది 'recent occurrence' క్రిందకే వస్తుంది.

Sri K. Vijayabhaskara Reddy : There is nothing like that mentioned in the motion.

Sri D. Kondaiah Chowdari (Kandukur) : Sir, it is stated in May's Parliamentary Practice :

"When any of these rights and immunities both of Members individually and of Assembly in its collective capacity, which are known by the general name of 'privileges' are disregarded or attacked by

any individual or authority, the offence is called a breach of privilege and is punishable."

శాసనసభ సభ్యులకు 'no confidence motion' ను చేయడానికి, ప్రభుత్వం తప్పుచేస్తే దానిని పడగొట్టప్రయత్నించడానికి హక్కు వుందనేవిషయం అందరికీ తెలుసు. అందువలన breach of privilege క్రిందకు వస్తుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : The words are 'bringing down the Prakasam Ministry.'

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : శ్రీ కొండయ్య చౌదరిగారు చెప్పినదానికి, దీనికి సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్ : It states that "Durmargulu and Dushtulu are responsible for bringing down the Prakasam Ministry. That did so many good things during the period of 13 months" అని ఉన్నది.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. సంజీవరెడ్డి) : అధ్యక్షా, దీనిలో ఈసరికే ruling ఇచ్చారనుకొన్నాను. ఇది discussion లోకి పోతోంది అనుకుంటాను. తమకు ఏమి న్యాయమని తోస్తే అది చెప్పండి. Further discussion may be closed. Recent origin అని, నిన్నే జరిగిందని సుందరయ్యగారు చెప్పారు. I think there is fundamental difference between the two. కాబట్టి further discussion allow చేయకుండా మీకు తోచిన ruling ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Then I shall give my ruling. ఎప్పుడో సంవత్సరాల క్రిందట ఏదో జరిగింది. Particular సభ్యుని గురించి ఇందులో కొంత మంది కలిసి ప్రకాశంగారి మంత్రివర్గాన్ని పడగొట్టారని general గా చెప్పినట్టిది breach of privilege క్రిందకు రాదని నేను ruling ఇస్తున్నాను. It is not a breach of privilege.

శ్రీ జి. లచ్చన్న : పడగొట్టారనే మాటమీద కాదు. "పడగొట్టినవారు దుర్మార్గులు, నీచులు" అన్న విషయాన్ని గురించి.

మిస్టర్ స్పీకర్ : ప్రకాశం మంత్రివర్గాన్ని పడగొట్టినవారు దుర్మార్గం చేశారు, wicked and mean గా ప్రవర్తించారు, అని ఆయన feel అయినారనుకోండి. రుద్రమదేవి కాలములో ఫలానా తప్పు జరిగింది అని కొందరు బాధపడవచ్చు. ఈ విధంగా అనేకం ఉంటాయి. ఈ Assembly లో నా ఎదుట జరిగిన వాటికి నేను వెంటనే action తీసుకుంటాను. లేదా బయట ఏదైనా direct గా అంటే, సభ్యుని పేరు చెబితే action తీసుకొంటాను. పడగొట్టబడిన వారే చెప్పలేదు సభ్యుల పేర్లు. కుట్రలు పన్నారో, లంచా లిచ్చారో, ఏమి

చేశారో తెలియదు. శాసన సభ్యులని గాని, పరాయివాళ్ళు అని గాని లేదు. So I have ruled it as out of order. Therefore I am not allowing any discussion.

శ్రీ జి. లచ్చన్న : No-confidence motion మీద శాసన సభ్యులు కానివారు కూడా voting చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : No-confindence అని లేదు Particular member పేరు లేదు, number లేదు. So it does not come under breach of privilege.

శ్రీ జి. లచ్చన్న : ఇది privilege motion క్రిందకు రాదని సెలవిచ్చారు. ఈ సంఘటన ఏ motion క్రింద పెడితే బాగుంటుందండి ?

మిస్టర్ స్పీకర్ : ఏ motion క్రిందకు రాదు

Sri K. Brahmananda Reddy: Sir, I am interested in the dignity of the House. The Speaker cannot be subjected to cross-examination in this House and it is derogatory to the respect of this House.

శ్రీ జి. లచ్చన్న : క్షమించాలండి. నేను cross-examination చేయ లేదండి. లాయర్ గారు అల్లా interpret చేసినా నా ఉద్దేశం అది కాదు.

BUSINESS OF THE HOUSE

శ్రీ వి. కోదండరామిరెడ్డి (సర్వేపల్లి): ప్రతిరోజూ మనకు question hour అయిన తరువాత ఒక గంట సేపు Assembly కాలాన్ని ఇటువంటి ప్రశ్నల మీదే ఖర్చు చేసుకొంటున్నాము. ముఖ్యమైన విషయమైతే తమ chamber లో ముందు తేల్చుకొంటే బాగుంటుందేమో !

శ్రీ బసవ మానయ్య (ఆంథోల్): గోహత్యా నిషేధాన్నిగురించి నేను ఒక adjournment motion పంపించాను.

మిస్టర్ స్పీకర్ : దానిని కొట్టివేశాను. Select Committee ముందు ఉన్నవాటి విషయంలో adjournment motions రాకూడదు. It is against the dignity of the House and the Select Committee. అందువల్ల కొట్టి వేశాను. కాబట్టి కూర్చోవాలి మీరు.

(The Member rose again in his seat.)

కూర్చోమనగానే కూర్చొనివారిలో వీరొకరు కూర్చొని తరువాత ఏదైనా ఉంటే శాంతంగా మాట్లాడుకోవచ్చు. కాని, కూర్చోమనగానే కూర్చోనంటే నేను చర్య తీసుకోవలసివస్తుంది.

శ్రీ బసవ మానయ్య : మేము చెప్పింది మీరు వినదలచుకోలేదు. కాబట్టి as a protest నేను వెళ్ళిపోతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Mr. Basava Manaiah, it is not good manners. మాట్లాడకూడదంటే లేచిపోతే ఎట్లా ?

శ్రీ బసవ మానయ్య : సెలెక్టు కమిటీ విషయాలు నేను ఒక్కటికూడా చెప్పదలచలేదు ఆ వ్యవహారం తొందరగా పూర్తి చేయవలయునని చెప్పడానికి 2-3 నిమిషాల time కోరాను.

(So saying, the Member withdrew from the House)

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసపట్నం జనరల్) : అధ్యక్షుల మీద ఈ విధంగా నేరం మోపి వెళ్ళిపోవడం సబబా ?

మిస్టర్ స్పీకర్: అధ్యక్షుని మీద అలిగిపోతామంటే అధ్యక్షునికి contempt అవుతుందా ? లేక House కి contempt అవుతుందా ? అనేది నేను seriousగా ఆలోచించి ఇకమీదట చర్యతీసుకొంటాను.

శ్రీ బి. రత్నసభాపతి : అధ్యక్షులు పొరపాటు పడితే ఎవరు చర్యతీసుకోవాలి ?

మిస్టర్ స్పీకర్ : అధ్యక్షులు పొరపాటుపడితే ఊరుకోవడమే.

శ్రీ బి. రత్నసభాపతి : అది ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ : Chief Justice తప్పు Judgment ఇచ్చారనుకోండి, ఏమి చేస్తారు ?

శ్రీ బి. రత్నసభాపతి : Supreme Court కు వెళ్ళుతాము.

మిస్టర్ స్పీకర్ : Supreme Court కూడా అట్లాగే చేస్తే ఏమిచేయాలి?

శ్రీ బి. రత్నసభాపతి : తరువాత దేవుడున్నాడు.

మిస్టర్ స్పీకర్ : అధ్యక్షునకు వ్యతిరేకంగా దేవుడు తప్ప యింకెవ్వరూ లేరు. అందువల్ల ఏ తప్పు వచ్చినా అధ్యక్షులే చూచుకుంటారు He is your man. You elected him. He is your representative. ఏదైనా తప్పు చెప్పినా మీరు సహించి ఊరుకోకపోతే ఎట్లా జరుగుతుంది ? ఇందులో ఉన్న రహస్యం అది. స్పీకర్ ఏమి చెప్పినా దానిని మీరు అంగీకరించాలి. కోపపడితే పని జరుగదు.

Sri S. Ranganatha Mudaliar (Ramakrishnarajupeta): Is it not a breach of privilege of the Speaker, Sir, to say that the Speaker can commit a mistake ?

మిస్టర్ స్పీకర్ : కావాలంటే ఛాంబర్లోకి వచ్చి చర్చచేస్తే తరువాత సవరించుకోవచ్చు. నీవు తప్పు చేశావు కాబట్టి లేచిపోతానంటే బాగుండదు. It is not good for the Speaker or for the House.

Sri S. Ranganatha Mudaliar: On the floor of the Assembly, can a Member say that the Speaker has committed a mistake?

2

మిస్టర్ స్పీకర్ : కూడదు. Discussion జరుగుతున్నప్పుడు పొరపాటు పడ్డారని చెప్పవచ్చు కాని, final అయిన తరువాత చెప్పకూడదు. That is the rule.

శ్రీ డి. కొండయ్యచౌదరి : అధ్యక్షా, మీరు ఒక రూలింగు యిచ్చారు అనుకోండి. ఆ రూలింగువల్ల న్యాయం కలుగలేదనే అభిప్రాయం ఆ సభ్యునికి కలిగినప్పుడు బయటకుపోవడం కూడా తప్పా ?

మిస్టర్ స్పీకర్ : 'బయటకు పోతున్నాము' అని చెప్పి పోకూడదు. అలా చెప్పకుండా దుఃఖముతో పోవచ్చు. అధ్యక్షుని మీద ప్రొటెస్టుగా పోకూడదు, అలాపోతే మాత్రం తప్పు.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

Amendment to Rule VII of the Madras Cottage Industries Loans and Subsidy Rules, 1948.

The Minister for Endowments and Industries (Sri A. Bhagavantha Rao): Sir, I beg to lay on the Table under sub-clause (16) of clause (b) of Section 19 of the Madras State Aid to Industries Act 1922 (Madras Act V of 1923) a copy of the amendment to rule VII of the Madras Cottage Industries Loans and Subsidy Rules, 1948. (issued in G. O. Ms. No. 988, Industries, dated 26-7-1958) published in No. 32 of Part-II of the Andhra Pradesh Gazette dated 7-8-1958 on page No. 766.

Mr. Speaker: Paper laid on the Table.

శ్రీ పి. కోటయ్య (చీరాల) : On a point of information, Sir. మంత్రి గారు చదివిన ఈ G. O. టేబిలుమీద పెట్టలేదు.

Sri. A. Bhagavantha Rao : It is laid on the Table.

మిస్టర్ స్పీకర్ : చివరకు మనం ఏ డెసిషన్‌కు వచ్చాము అంటే స్పీకర్ తప్పుచేసినా, దానికి protest చేయకూడదు. Final ruling యిచ్చిన తరువాత దానిని question చేయరాదు. కష్టంగా ఉంటే నెమ్మదిగా వెళ్ళవచ్చు. దానికి ఏమీ అభ్యంతరంలేదు. అసలు వెళ్ళడంకూడ మంచిది కాదు, ఏరూలింగు యిచ్చినా సహించడం నేర్చుకోవాలి. పోట్లాడడం మంచిదికాదు. స్పీకరు ఎప్పుడు దురుద్దేశంతో ఏరూలింగు యివ్వడం జరుగదుకదా !

BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : నిన్న Indian Express లో పటాస్కరు రిపోర్టుమీద బిల్లుప్రతి మదరాసు ప్రభుత్వానికి వచ్చినట్టుగా వార్త వచ్చింది. మనకు రాలేదని చెప్పారు. నిన్నగాని ఈరోజునగాని ఏమైనా వచ్చిందా?

మిస్టర్ స్పీకర్ : వెంకటరావుగారు లేరు. రేపు కనుక్కుందాము.

GOVERNMENT BILL

The Osmania University Bill, 1958 (As Reported by the Joint Select Committee)

Mr. Speaker: Let us now proceed to the Osmania University Bill. We shall take up amendment (Sl. No. 4) standing in the name of Sri B. Sreeramamurthy, Sri M. RSatyanarayana Raju, Sri P. Narasinga Rao, Sri K. Rajamallu, Sri Vavilala Gopalakrishnayya, Sri P. Venkateswarlu, Sri G. Yella Reddy, Sri Ch. Rajeswara Rao and Sri S. V. K. Prasad, in respect of clause 3.

Clause 3.

Sri P. Narasinga Rao (Huzurabad—General) Sir, I beg to move:

"Delete the words 'Pro-Chancellor' in line 3 of sub-clause (2) of clause 3."

Mr. Speaker: Amendment moved.

*శ్రీ పి. నరసింగరావు: అధ్యక్షా, ఈ ప్రో-ఛాన్సలర్ పదవిని, సెలెక్టు కమిటీ స్టేజిలో మళ్ళీ బిల్లులో ఇరికించడం జరిగింది. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఈ పోస్టును బిల్లులో చేర్చడం లేదని, ప్రభుత్వం యిదివరలో చెప్పింది. కాని ఈ కొద్ది కాలంలోనే ఈపదవి అవసరమని గ్రహించి ఇందులో చేర్చారు. కారణాలు ఏమిటో మంత్రిగారు వెల్లడించలేదు. "ఉంటే బాగుంటుంది, అన్నిచోట్ల ఉంది" అన్నారు. ఆ పదవి లేకుంటే వచ్చిన నష్టం ఏమిటో, ఉంటే వచ్చే లాభం ఏమిటో వివరించవలసిన అవసరం ఉంది. కాని దానికి సరియైన కారణాలు మంత్రిగారు వివరించలేదు. ఊరకే యూనివర్శిటి ఆటానమీ అని వల్లిస్తూ, ఆటానమస్ బాడీలో ప్రభుత్వం తరపున ఏ విద్యా మంత్రినో, ఏ ముఖ్య మంత్రినో ప్రో-ఛాన్సలర్ గా నియమించడం మాత్రం సమంజసంగా లేదు. ఇప్పటికే ఉన్న ప్రొవిజన్సు ద్వారా ప్రభుత్వం తాలూకు మనుష్యులను వేసుకోడానికి ఎంతో అవకాశం ఉంటే, ఈ ప్రో-ఛాన్సలర్ కూడ ఎందుకని ప్రశ్నిస్తున్నాను. అందుచేత ఈ provision delete చేయమని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం): అధ్యక్షా, మొదట బిల్లులో ప్రో-ఛాన్సలర్ కు అవకాశం కల్పిస్తూ, గత దఫా అసెంబ్లీ ముందు ఉంచే సందర్భములో ప్రో-ఛాన్సలర్ ను తీసివేసి. యిప్పుడు మరల ఆ పదవికి అవకాశం కల్పించారు. ఆ రోజున ప్రో-ఛాన్సలర్ పదవి అనవసరం, నిష్ప్రయోజనము, నిరుపయోగము అని ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగంలో చెప్పారు. అదే విధంగా కౌన్సిల్ లో కూడ ప్రసంగించారు. సెలక్టు కమిటీ స్టేజిలోనే యిది వచ్చింది. అంతకుముందే ఈ ప్రతిపాదన ఒకసారి పెట్టి తీసివేసి, యిప్పుడు మరల పెడుతున్నారు. అంటే శాసన సభకు ఈ విషయమై చెప్పించే అవకాశం

లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో చేసిన పనిగా కనిపిస్తోంది. సెలక్టు కమిటీలో ప్రతిపక్షం వారెవరు ఈ సవరణను తీసుకొని రాలేదు. కాంగ్రెస్ వర్గంనుంచి మాత్రమే ఈ ప్రతిపాదన వచ్చింది. అంటే వీలున్నప్పుడు శాసన సభను మరుగు పరచి, తప్పనిసరి అయినప్పుడు దానిని ఎదుర్కోడానికి ఈ మంత్రివర్గం ప్రయత్నిస్తోంది. ఈ ప్రో-ఛాన్సలర్ పదవిని గూర్చి మాట్లాడేటప్పుడు ఒక విషయం జ్ఞాపకం వచ్చింది ఒకప్పుడు డిప్యూటి ఛీఫ్ మినిస్టరు కావాలని నిర్ణయం చేశారు రెండవమారు అవసరంలేదని నిర్ణయం చేశారు. అవసరం అనుకొన్నప్పుడు కావాలని అన్నారు. అక్కర్లేదు అనుకొన్నప్పుడు ఆరవవేలు వంటిది అన్నారు. ఇది ఆరవవేలు కాకపోయినా రెండు నాలుకలని మాత్రం మనవిచేస్తూ ప్రో-ఛాన్సలర్ అక్కరలేదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఊరికే move చేయడమేకాని ఉపన్యాసాలు యివ్వడం పనికిరాదు. ఇదివరకే కావలసినంత టైము తీసుకొన్నారు. I am not going to allow any more speeches.

Mr. Speaker: The question is:

"Delete the words 'Pro-Chancellor' in line 3 of sub-clause (2) of clause 3."

The amendment was negıtived.

A poll was demanded and the House divided.

Ayes: 34 Noes: 89

The amendmemt was negatived.

Mr. Speaker: Now, Sri Vavilala Gopalakrishnayya will move his amendment.

Sri Vavilala Gopalakrishnapya: Sir, I beg to move:

"Delete the words 'Vice-Chancellor' in line 3 of sub-clause (2) of clause 3."

Mr. Speaker: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఛాన్సలర్ సరాసరి ఎన్నిక పెడితే సరిపోతుందనే అభిప్రాయముతో అలా చేస్తున్నాను. కొన్ని విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలరు వుండక ఒక్క ఛాన్సలరు వుంటారు. అంతా వుండటం మంచిదని నిన్న మంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : ఇక చాలు.

శ్రీ పి. సుందరయ్య : ప్రతి క్లాజుమీద మాట్లాడకుండానే డివిజన్ జరుపుతారా ?

మిస్టర్ స్పీకర్ : దాదాపు అంతే

శ్రీ పి. సుందరయ్య : That is not the procedure. Clause by clause వచ్చినపుడు కొంత మాట్లాడుతారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : క్లాజులపై నిన్న మాట్లాడలేదండి.

మిస్టర్ స్పీకర్ : నిన్న మాట్లాడితే ఇవాళ అక్కరలేదు.

Mr. Speaker: The question is:

"Delete the words 'Vice-Chancellor' in line 3 of sub-clause (2) 3" of clause

The amendment was negatived.

A poll was demanded and the House divided. (During the division, when the Speaker was asking whether there were any neutrals, one hon. Member was seen rising and leaving the House.)

Sri P. Sundarayya: Mr. Speaker, Sir, No Member can withdraw at this stage. The moment he gets up, it means he is a neutral.

Mr. Speaker: He has no business to go. No member should go away before the result of the voting is declared.

Ayes: 28 Noes: 84

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu (*Nandigama*): Sir, I beg to move:

" For the words 'Academic Council' in line 4 of sub-clause (2) of clause 3, substitute the words 'Board of Faculties.' "

Mr. Speaker: Amendment moved.

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: Academic Council కు బదులు Board of Faculties ఏర్పాట్లు చేయాలనే దానిని నేను ప్రతిపాదించాను. ఎకడమిక్ కౌన్సిల్ అన్ని విశ్వవిద్యాలయాలలోను వుందని మంత్రిగారు

చెబుతూవుంటారు. మంచి అనేది ఎక్కడ వున్నా ఏ దేశంలో వున్నా తీసుకో వలసిన బాధ్యత మనమీద వుంది. బ్రిటిష్ విశ్వవిద్యాలయంలో, United Kingdom లో ఈ ఎకడమిక్ కౌన్సిల్ లేదు. అక్కడ Board of Faculties ఎంతో ప్రాముఖ్యతలోనికి వచ్చినది. Academic Council duties Board of Faculties ఎక్కువగా discharge చేస్తూవుంటుంది. అందుచేత Academic Council ను తొలగించి దాని స్థానములో Board of Faculties ను ఏర్పాటు చేయాలనే సవరణను ప్రతిపాదిస్తూ మంత్రిగారు దీనికి అంగీకరించాలని కోరు తున్నాను.

Mr. Speaker: The question is :

"For the words 'Academic Council' in line 4 of sub-clause (2) of clause 3, substitude the words 'Board of Faculties'."

The amendment was negatived.

A poll was demanded and the House divided.

Ayes: 28 Noes: 72

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move:

"Delete the words 'Chancellor and Pro-Chancellor' in sub-clause (2) of clause 3 and substitute 'Chancellor' for Vice-Chancellor."

Mr. Speaker: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Chancellor, Pro-Chancellor, Vice-Chancellor ను తీసి ఒక్క Chancellor ను పెట్టినట్లయితే యూనివర్శిటి శక్తివంతంగా నడుస్తుంది. బ్రిటిష్ యూనివర్సిటీకి ఛాన్సలర్ ఉన్నారు, విజిటర్ వున్నారు అని నేను నిన్న చెప్పగా మంత్రిగారు హేళనగా విజిటర్ కు ఛాన్సలర్ కు భేదంలేదని చెప్పారు. వారు తెలియక అట్లా మాట్లాడారని నేను Commonwealth Universities Year Book అనే పుస్తకంలోనివి కొన్ని చదివాను. దానిలో విజిటర్, ఛాన్సలర్ ఇద్దరు వున్నారు. ఇద్దరికి distinction వుంది. పుస్తకాలు చూడకుండా, ఏమీ తెలియకుండా మామీద అభాండాలు వేయవద్దని మంత్రిగారికి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

ప్రో-ఛాన్సలర్ పదవి పెద్దలను గౌరవించటానికి నామకః పెట్టినదని మంత్రిగారు తెల్పారు; 'ప్రధానమైన కార్యక్రమములు ఆయన నిర్వహించరు

అని చెప్పినపుడు ఈ పదవి అవసరంలేదని మనవిచేస్తున్నాను. ఇదివరకు యూని వర్శిటీకి లక్షల డబ్బు ఇచ్చినవారిని గౌరవించటానికి ఆ post ఉద్దేశించబడింది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు.

ఈనాడు ఆ పరిస్థితులు లేవని అందరము అంగీకరిస్తున్నాము. అలాంటపుడు ఎవరినో తీసుకొచ్చి nominate చేయడము మంచిదికాదు. ఛాన్సలర్ ఒక nominal Head, లేక real గా యూనివర్శిటీలను నడుపడానికి ఉద్దేశింపబడ్డారా అనేటటువంటి సమస్య ప్రధానంగా మనము చర్చించవలసిన అవసరముంది. ఛాన్సలర్ నామినల్ హెడ్ అనేటట్లయితే వుండవలసిన అవసరము లేదు. నామినల్ హెడ్ కాదంటారా, గవర్నరుగా వున్నటువంటివారు అనేక బాధ్యతలను నెరవేర్చేటటువంటివారు ఈ ప్రాంతముతో ఎక్కువగా పరిచయం లేనివారిని ఇతర ప్రాంతాలనుంచి తీసుకొచ్చి ఈ యూనివర్శిటీ వ్యవహారాలను నడుపుమనేటట్లయితే అది సక్రమంగా జరుగడానికి అవకాశములేదు. స్టేట్ వ్యవహారాలను వదలివేసి యూనివర్శిటీని నడుపుతానంటే అదొకరకంగా వుంటుంది. Real గా ఆయన యూనివర్శిటీ హెడ్‌గా వ్యవహరించదలచుకుంటే ఆయన గవర్నర్ కార్యక్రమాలను మానుకోవాలి. గవర్నర్ తరపున ఎవరు వ్యవహరించడము జరుగుతుంది ?—ఒక cabinet మాత్రమే. Cabinet అంటే యీ విద్యావిషయాలను చూచేటటువంటి విద్యామంత్రి. ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఇది తప్పు. ఛాన్సలరుకు నిజమైన అధికారాలు ఇవ్వదలచుకొంటే ఇటువంటి provision వుండవలసిన అవసరములేదు. కావలసివుంటే ఛాన్సలరుకు ఏమి అధికారం లేకుండా ఇంగ్లాండులోని Her Majesty the Queen వున్నట్లుగా ఇక్కడకూడా పెట్టుకోదలచుకున్నట్లయితే అది ఆలోచించవచ్చును. కాని ఛాన్సలరు ఒకప్రక్కన నామినల్ అని చెప్పుతూ విపరీతమైన అధికారాలు ఆయనకు ఇచ్చారు. సెనేట్ పాస్‌చేసిన resolutions ను veto చేసే అధికారము ఛాన్సలరుకు సంక్రమింపజేశారు. అలాంటప్పుడు ఛాన్సలర్ పదవిని తీసివేసి దానికిబదులుగా వైస్-ఛాన్సలర్‌కే అధికారాలు సంక్రమింపచేయండని మేము సూచిస్తున్నాము.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర-జనరల్) : అధ్యక్షా, యీ సవరణ సవ్యమైంది కాదు. అప్పుడే ప్రో-ఛాన్సలర్ నియామకానికి సంబంధించిన క్లాజు పాస్ అయింది. వైస్-ఛాన్సలరుకు సంబంధించిన క్లాజుకూడా పాస్ అయింది. మళ్ళీ ఇపుడు తీసికొచ్చి యీ సవరణ పెట్టడము సవ్యమైనది కాదు.

Mr. Speaker : The question is :

"Delete the words 'Chancellor and Pro-Chancellor' in sub-clause (2) of clause 3., and substitute the word 'Chancellor' for Vice-Chancellor'."

The amendment was negatived.

Sri P. Sundarayya: I press for a division.

The House then divided.

Ayes: 30 Noes: 70

The amendment was negatived.

Mr. Speaker: The question is:

'That Clause 3 do stand part of the Bill".

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clause 4.

Sri Vavilala Gopalakrishnayya: I beg to move: "Add the following words 'through Telugu as a medium of instruction' in sub-clause (1) (a) of Clause (4)".

Mr. Speaker: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య: అధ్యక్షా, నేను యీ సవరణను ఉపపాదిస్తున్నాను. దేశంలో అనేక మార్పులు వచ్చాయి. మాతృభాషలో విద్యాబోధన లేకపోయినట్లయితే విద్యార్థులు చదువుకొన్న చదువు నిరుపయోగమయ్యే స్థితి వస్తుంది ఉదాహరణకు—మన ప్రభుత్వము విద్యా విధానంలో కొంత మార్పుచేస్తుంది ఆ మార్పు చేసినంతవరకు స్కూల్ఫైనల్ వరకు medium of instruction గా తెనుగు ఉంటున్నది ఆ తర్వాత Pre-University course అటో ఇటో తేలడములేదు. అది సెకండరీ Education లోనికి వస్తుందా లేక యూనివర్శిటీ Education లోనికి వస్తుందా? దానిని Secondary Education లోనే వుంచివేసి వ్యవహరిస్తామని, తర్వాత కాలేజీలు అన్నిటిలోను కూడ మూడు సంవత్సరాల courses నడపాలని బి. ఏ ఒక్కటే వుంటుందని ఇంటర్ మీడియట్ పోతుందని మన ప్రభుత్వము నిశ్చయించినది. అసలు Secondary Education విధానము వారు ఒప్పుకొన్నదే కాని దానిని అమలు జరుపడానికి వచ్చిన చిక్కు డబ్బు. అది వేరే విషయమనుకోండి. కాని భాష విషయం వచ్చేటప్పటికి Higher Secondary వరకు తెనుగు medium of instruction ఉంటుంది. Student బి. ఎ. క్లాస్కు వెళ్లేటప్పటికి అంతకు ముందున్న దానికి దీనికి సంబంధము లేకుండా మొదటినుంచి ఇంగ్లీషు భాషను నేర్చుకోవలసి వస్తుంది. ఉదాహరణకు సైన్సు క్లాసులు వున్నవి. సైన్సు అంతవరకు కూడా తెనుగులో చెప్పుచున్నారు - లంబమని, విభాగాలని. సరాసరి

ఆ విద్యార్థి బి. ఎ క్లాస్‌లో చేరేటప్పటికల్లా మొట్టమొదట ఏమి చేస్తున్నారు? అబ్బాయీ, నీవు vocabulary మార్చుకోమంటున్నారు కనుక 11 సంవత్సరములు ఒక పద్ధతికి అలవాటు అయిన వానికి మొదటి సంవత్సరములోనే క్రొత్త vocabulary మొదలు పెట్టుచున్నారు. మన Education curriculum ఏమిటి ? School Final, Higher Secondary వరకు తెలుగులో చెప్పి అమాంతముగా బి. ఎ. కు వచ్చేటప్పటికి ఇంగ్లీషు పదజాలం నేర్చుకోడానికి దాదాపు ఒక సంవత్సరం వృథా ఐపోతుంది" అసలు గోవిందరాజులు నాయుడుగారి రిపోర్టు అమలు జరుపడమయ్యేట్లయితే మొదటి సంవత్సరం General Education కు పోతుంది. రెండవ సంవత్సరం Technical Education కు పోతుంది. మూడవ సంవత్సరం సైన్సు, ఇతర subjects కు పోతుంది

తెలుగులో బోధిస్తే చాలా కష్టమని నిన్న వారు చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోటీ పడితే నష్టపడతామని వారు ఒక point చెప్పారు ఇతర భాషలతో నేర్చుకోవలసివస్తే యిబ్బంది వస్తుంది ఉదాహారణకు ఆఫ్రికాలో వున్న యూనివర్శిటీలలో ఆఫ్రికాలో వున్న భాషలన్నిటినీ medium of instruction గా చేస్తున్నారు. అన్ని దేశాలంటే ఆఫ్రికాదేశం వెనుకబడి వుందనుకుంటే అక్కడికంటే మన రాష్ట్రం వెనుకబడివుండడం న్యాయంకాదు. పారిభాషిక పదాలు లేవన్నారు. తెలుగుభాషను బోధనా భాషగా పెట్టిన తరువాత పారిభాషిక పదాలు వస్తాయిగాని medium of instruction గా పెట్టకుండానే భాషా పరిణామాలు తీసుకురావాలంటే ఎన్నడూ తీసుకురాలేము. నిన్న నేను మనవిచేసినట్లు ఆ సంవిదానంలో అక్షరాలన్నీ వెతికి వెతికి వేస్తే ఆది నిరుపయోగం అయిపోతుంది. భాష సజీవమైనది గంగాప్రవాహము మాదిరిగా క్రొత్తపదాలను చేర్చుకుని నిరుపయోగమైన పాత పదాలను తీసివేసి నప్పుడే భాష సజీవమైనది అవుతుంది కాని డిక్షనరీలో వున్నాయి కనుక అవి తీసుకువచ్చి glossary లను తయారుచేద్దాం అంటే . ందు Glossary కూడ ఎప్పటికప్పుడు వస్తుంది. Cambridge University వారు కూలీ అనే తెలుగు పదమును ఇంగ్లీషు పదముగా తీసుకొన్నారు అట్లాగే మనంకూడా radio పదం వంటివి తీసుకోవలసి వస్తుంది. నిత్య జీవితానికి సన్నిహిత సంబంధం వున్న భాషగా తయారుచేసినప్పుడే ఉపయోగకరంగా వుంటుంది. అందువల్ల యిది తప్పకుండా వుండాలని మనవిచేస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య ; అధ్యక్షా, ఈ విషయంలో ప్రభుత్వ విధానం గర్హనీయముగా వుందని చెప్పవలసి వచ్చింది. నిన్న మంత్రిగారు ఇంగ్లీషును తీసివేసి తెలుగులో నేర్పడం విశ్వవిద్యాలయాలలో మొదలుపెట్టినట్లయితే

విద్యార్థులు వెనుకపడతారని అన్నారు. వారు చాలా పాతకాలపు మనిషి అని నేను అంగీకరిస్తాను. అందుచేత క్రొత్తకాలంలో వచ్చే అభిప్రాయాలు వారికేమీ తోచడంలేదు. ఇంగ్లండు అమెరికా దేశాలలోని సాంప్రదాయాలను చూచి నేర్చుకుంటారనుకొన్నాను. కాని వారు నేర్చుకోలేదు కనుక వాటిని గురించి ప్రస్తావించను. అందుచేత రష్యా, చైనా దేశ సాంప్రదాయాలను చెప్పదలచాను. ఏ సాంప్రదాయాలైతే మమ్ములను కమ్యూనిజానికి తీసుకు వచ్చాయో, వేటికోసం మా ప్రాణాలను అహుతిగా యివ్వడానికి మేము తయారుగా వున్నామో ఆ దేశాలనుంచే యిక ముందు ఉదాహరణ లివ్వదల చాను. ఆల్బేనియా దేశం జనాభా పది లక్షలకన్న ఎక్కువలేదు. అదే విధముగా **Inner Mongolia** కూడా వెనుకబడిన చిన్న దేశమే. ఆ దేశములోని వారు అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఆయా దేశపు భాషలలోనే బిడ్డలకు చదువుచెప్పడం వారు ఆరంభించడం జరిగింది. శాస్త్ర గ్రంథాలను భాషాంతరీ కరణం చేయడం జరిగింది. వారికి అనుకూలంగా వున్న పారిభాషిక పదాలు లాటిను భాషనుండి, రష్యను భాషనుండి, చైనా భాషనుండి తీసుకున్నారు. పర్యాయ పదాలకోసం వాయిదా వేయడం జరుగలేదు. మన తెలుగు భాష దాదాపు 1400 సంవత్సరాలుగా లిఖిత రూపంలో వుంది. ఎన్నో కావ్యాలు శాస్త్ర గ్రంథాలు వున్న మన తెలుగు భాష, మన బిడ్డలు ఉగ్గుపాలతో నేర్చిన తెలుగు భాష బోధనకు పనికిరాదని ఎక్కడో హిందీని తెస్తామంటున్నారు. ఇదివరకు ఇంగ్లీషు వ్యామోహం వుండేది. ఇప్పుడు హిందీ వ్యామోహంలో పడి పదే పదే హిందీని తెస్తామని శాసనసభలో చెబుతున్నారు. వారు వేద వాక్యంగా వల్లిస్తున్న శ్రీ సి. డి. దేశముఖ్ గారు ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషల ద్వారా విద్యాబోధన చేయాలని పదే పదే చెప్పడం జరిగింది. కాని మన విద్యా మంత్రిగారికి మాత్రం తెలుగుభాషమీద మమత లేదు. వారు తెలుగుదేశంలో పుట్టినప్పటికీ, ఉగ్గుపాలతో నేర్చుకున్న తెలుగును వారు సవతి తల్లి పాలరీతిగా చూస్తున్నారు. హిందీ వ్యామోహంలో పడి తెలుగు భాషను నిరాకరిస్తున్నారని చెప్పవలసి వచ్చింది.

ఈరోజు విశ్వ విద్యాలయాలలో చేరినవారిని ఇంగ్లీషు భాషను నేర్చుకో వద్దన్నామా? **Compulsory** గా రెండుమూడు భాషలను నేర్చుకోమనవచ్చును. ఏఏ భాషలలో శాస్త్రంమీద ఉద్గ్రంథా లున్నాయో ఆయా భాషలను నేర్చుకో మనవచ్చును. రష్యనుభాష నేర్చుకోమనవచ్చును ; జర్మనుభాష నేర్చుకోమన వచ్చును. దానికి అభ్యంతరం లేదు. కాని మన బిడ్డలకు చదువు చెప్పడానికి వారు ఏభాషలో అలవాటు పడ్డారో, ఏ భాషలో ఇంటిదగ్గర, బయట మాట్లాడతారో ఆ భాషలో బోధించడానికి పూనుకోమంటే, "అది సాధ్యము

కాదు ; అసంభవము అయిపోతుంది ; విద్యార్థుల standard పడిపోతుంది" అని చెబుతున్నారు. Secondary Schools లో మాతృభాషలో విద్య నేర్పితే, పరాయిభాషలో నేర్పేకాలంలో రెండేళ్ళు అదనంగా కలిసివస్తుంది. తక్కువ కాలంలో నేర్పడానికి వీలుంటుందని విద్యావేత్తలు అంగీకరించినదే. అయితే మన విద్యామంత్రిగారు పెద్ద విద్యావేత్త కాదు కాబట్టి అంగీకరించకపోవచ్చు. Majority వుంది కాబట్టి సమాధానం చెప్పకపోయినా pass చేయించుకో వచ్చును. దాని గురించి విచారం లేదు. అయితే ఉస్మానియా యూనివర్శిటీ చరిత్ర యేమిటి ? మొదటి పర్యాయం ఉస్మానియా యూనివర్శిటీ ఉర్దూలో అన్నిశాస్త్రాలు నేర్పడానికి ఆరంభమైనది. నైజాము అత్యాచారాలను నిర్మూలించేటంతవరకు "Police Action" మంచిదే కాని అదివరకున్న కొన్ని మంచి పనులను చెడగొట్టడానికి "Police Action" ను ఉపయోగించుకోవడం మాత్రం అంత సవ్యమైనది కాదు. ఉర్దూ అందరికీ ప్రాంతీయభాష కాకపోయినప్పటికీ ఉర్దూ మాతృభాష కలిగినవారికి దానిలో చెబుతూ ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం తెలుగుప్రాంతం కాబట్టి తెలుగుకూడ బోధనాభాషగా చేయవలసినది మూలపెట్టి "ఉర్దూ పనికిరాదు, తెలుగు పనికిరాదు, ఇంగ్లీషును తీసుకువచ్చి పెట్టాలి. ఇంగ్లీషును నిర్బంధంగా నేర్చుకో"మన్నారు. ఇంగ్లీషు ద్వారా నే బోధించాలన్నారు. ఇప్పుడు ఇంగ్లీషు మానేస్తే హిందీని తెచ్చిపెడతాం అంటున్నారు. ఇటు ముస్లింలకు మాతృభాషైన ఉర్దూగాని అటు యితర ప్రజాసామాన్యానికి మాతృభాషైన తెలుగుభాషగాని సుతరాం పనికిరాదంటున్నారు. సెలెక్టు కమిటీలో చెప్పాము. "మీకు కష్టాలుంటే 5 ఏండ్లు టైము తీసుకోండి; 10 ఏండ్లు టైము తీసుకోండి. ఇన్నేళ్ళలో తెలుగు భాషలో విద్యాబోధన జరపడం మా ఆశయము అని ప్రకటించండి" అని వాదించాము. కాని దేనిమీదో వర్షం కురిస్తే చలించనట్టుగా మంత్రిగారిమీద మా వాదన అంతా పనిచేయలేదు. అందుచేత యీ సవరణ యివ్వవలసి వచ్చింది. మా ఉపన్యాసంకూడా వారికి లెక్కవుండదనుకోండి. సూచన చేయవలసిన ధర్మం వుంది కాబట్టి చేస్తున్నాను. తెలుగుభాషను విశ్వవిద్యాలయాలలో బోధనా భాషగా చేయడానికి కృషిచేయాలని సూచిస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, శ్రీ గోపాలకృష్ణయ్యగారు, ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాలు విన్నాను. నేను తెలుగు భాషలో బోధన చేయకూడదని ఎప్పుడూ వాదించలేదు. నిన్న కూడా "ఇది సమయము కాదు ; అదను కాదు" అని మనవిచేశాను. అది విశ్వవిద్యాలయాలకే వదిలిపెట్టవలసి వున్నది. వారు ఎప్పుడు పెట్టుకుంటారో ఏ విధముగా పెట్టుకుంటారో వారు నిర్ణయించుకోవాలి గాని మనం యీ విధముగా force

చేయడం మంచిది కాదు. ఇతర విశ్వవిద్యాలయాలు కూడ వున్నాయి. అవన్నీ యోచించి చేసుకోవలసి వుంటుంది. కాని మనం యివ్వాళ "Add Telugu" అంటే వాళ్ళు embarrassing position లో పడతారు. మన విద్యార్థులకు నష్టం కలుగవచ్చు. Higher research కి యితర విశ్వవిద్యాలయాలకు పోయే వారికి యిబ్బంది కలుగుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మద్రాసులో వుంది.

Sri S. B. P. Pattabhi Rama Rao: They have not introduced, Sir. They have not had a clause like this.

అందుచేత facts తెలుసుకుని చెప్పమని మనవి చేస్తున్నాను ప్రతిపక్ష నాయకులు రష్యాలోని విశ్వవిద్యాలయాల గురించి చెప్పారు. చాలా సంతోషిస్తున్నాను. దానికి విచారించడంలేదు. ఇతర దేశాలన్నిటినీ ఒకే భావంతో చూస్తున్నాను గాని నేను ఆక్షేపణ పట్టాలని కాదు. అయితే మన దేశంలో వారి పక్షానికి చెందిన కేరళలో కూడా యిది పెట్టలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : పెట్టారండి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : లేదండి. ఆ concerned clause చదువుతున్నాను.

"To provide for instruction in such branches of learning as the University may deem fit, and to make provision for research and advancement and dissemination of knowledge."

అక్కడ Malayalam అని వారు పెట్టలేదు. అది ఎప్పుడైనా వారు చేసుకోవచ్చు. ఇప్పుడు కూడ మనం దానికి భంగం యేమీ చేయలేదు. విశ్వవిద్యాలయానికే వదలిపెట్టాము. వారు చేసుకోనియ్యండి; ఎప్పుడైనా చేసుకుంటారు; మన interference వద్దని మనవిచేస్తున్నాను. ఎందుచేత కేరళలలో చేయలేదని చెబుతున్నానంటే నిన్నకాక మొన్న పెట్టిన ఆఖరు విశ్వవిద్యాలయం, youngest విశ్వవిద్యాలయం అని మనవిచేస్తున్నాను. అందుచేత యిది వున్నది వున్నట్టుగా వుంచాలి.

శ్రీ పి. సుందరయ్య : కమ్యూనిస్టు రాజ్యానికన్నా మన కాంగ్రెసు రాజ్యం కాస్త ఆదర్శప్రాయంగా వుంటే...

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అది ప్రశ్న కాదండి. కమ్యూనిస్టు అని అనుకోవద్దు తమరు. వచ్చిన చిక్కేమిటంటే రష్యా అంటే కమ్యూనిస్టు,

కేరళ అంటే కమ్యూనిస్టు అని బాధపడుతున్నారు. మేము ఆ దృక్పథంతో చూడడంలేదు.

శ్రీ పి. సుందరయ్య : కాబట్టే పార్లమెంటులో కాంగ్రెసు మెజారిటీతో ముఖ్యమంత్రిని తీసుకువచ్చి స్పీకరు రూలింగు ప్రకారం breach of privilege కాకపోయినా breach of privilege అని pass చేయించారు. కమ్యూనిస్టు అని చేశారా లేక యేమని చేశారు ?

శ్రీ యస్. బి. పి పట్టాభిరామారావు : అధ్యక్షా, నా అభిప్రాయం అది కాదు. నాకున్న interest అంతా education పెరగాలనీ, ఎక్కడ మంచి సాంప్రదాయం వుందో అది తీసుకువద్దామనీ, అది నిన్నకాక మొన్న ఏర్పడిన latest University— పోయిన సంవత్సరం ఏర్పాటుచేశారు. కాబట్టి quote చేస్తున్నాను. కాని వారు కమ్యూనిస్టుప్రభుత్వంలో వున్న విశ్వవిద్యాలయమని ఎంతమాత్రం అనుకోవద్దు. ఇవన్నీ శాశ్వతాలు కావు. ఎక్కడ వున్నప్పటికీ ఏవి ఎక్కడ మారుతాయో చెప్పలేము. ఇది శాశ్వతంగా కలకాలంగా వుండడానికి యోచనచేసి మంచికి చేస్తున్న బిల్లు. కనుక యీ Acts కలకాలంగా వుండాలనే అభిప్రాయంతో చేస్తున్నామని నేను మనవిచేశాను.

Mr. Speaker: The question is:

"Add the following words 'through Telugu as a medium of instruction' in sub-clause (1) (a) of clause 4."

The amendment was negatived.

Sri P. Sundarayya: I demand a division, Sir, names being noted.

The House then divided.

Ayes

1. Sri P. Sundarayya
2. ,, P. Venkateswarlu
3. ,, Ch. Rajeswara Rao
4. ,, K.L. Narasimha Rao
5. ,, S. Vemayya
6. ,, G. Yellamanda Reddy
7. ,, B. Sankaraiah
8. ,, S. Kasi Reddy
9. ,, V. Visweswara Rao
10. ,, M. Nagi Reddy

11. Smt. A. Kamala Devi
12. Sri D. Narasayya
13. „ K. Ramachandra Reddy
14. „ L. Venkata Reddy
15. „ S.V.K. Prasada Rao
16. „ G. Gopala Reddy
17. „ Anantha Reddy
18. „ Ranganatha Rao
19. „ N. Peddanna
20. „ J. Ananda Rao
21. „ Polasani Chokka Rao
22. „ A. Venkata Rama Raju
23. „ G. Nageswara Rao
24. „ Md. Tahseel
25. „ P. Satyanarayana
26. „ B. Audinarayana
27. „ G. Suryanarayana
28. „ Vavilala Gopalakrishnaiah
29. „ Muthiam Reddy
30. „ C.V Somayajulu
31. „ D. Sreerama Murthy
32. „ G. Ramu Naidu
33. „ Madhava Rao
34. „ G. Bussanna
35. „ B. Dharma Bhiksham
36. „ P. Narasinga Rao
37. „ M. Satyanarayana Raju
38. „ B. Sreerama Murthy
39. „ A. Yeruku Naidu

Noes

1. Sri N. Sanjeeva Reddy
2. „ Kallur Subba Rao
3. „ K. Vijayabhaskara Reddy
4. „ M. Pallam Raju
5. „ P. Ranga Reddy
6. „ Appa Rao Shetkher
7. „ G. Bapiah
8. „ Peta Bapiah
9. „ E. Basappa
10. „ Mir Ahmed Ali Khan
11. „ A.V. Bhanoji Rao
12. „ Yadam Chennayya

13. Sri N. Chenchurama Naidu
14. „ Juvvadi Chokka Rao
15. „ P Gopalakrishna Reddy
16. „ D. Hanumantha Rao
17. „ S.K.V. Krishnavatharam
18. „ V. Kodanda Rami Reddy
19. „ J. Kondal Rao
20. „ Pragada Kotiah
21. „ L. Lakshmana Das
22. „ M.N. Lakshmi Narasayya
23. „ Sri J.V. Narasinga Rao
24. „ V. Kurmayya
25. „ A. B. Nageswara Rao
26. „ M. S. Rajalingam
27. „ N. K. Lingam
28. „ Sheik Md. Rahamathullah
29. „ P. Mahendra Nath
30. „ Muralidhara Reddy
31. „ R. Narasimha Reddy
32. „ S. Narayanappa
33. „ R. Nathamuni Reddy
34. „ M. Potha Raju
35. „ Butti Rajaram
36. „ M. Rajaram
37. „ P. V. Rajeswara Rao
38. „ D. Ramabrahmam
39. „ P. Ramacharlu
40. „ V. Rama Rao
41. „ G. Ramaswamy Reddy
42. „ P. Ramaswamy Naidu
43. „ Sri P. Thimma Reddy
44. „ Sri S. B. P. Pattabhirama Rao
45. „ Sri G. Venkat Reddy Naidu
46. „ Sri K. Brahmananda Reddy
47. „ Sri M. Narasinga Rao
48. Smt. Masuma Begum
49. „ Y. Sita Kumari
50. „ Jayalakshmi Devamma
51. „ K. Kanaka Ratnamma
52. „ Sumitra Devi
53. „ B. Rukmini Devi
54. Smt. Shantha Bai
55. Sri U. Ranga Babu
56. „ M. Rangayya

57. Smt. P. Vani Ramana Rao
58. ,, T Lakshmikanthamma
59. ,, C. Ammanna Raja
60. Sri K. Santhappa
61. ,, Ch. Satyanaıayana
62. ,, K. Seetharamaswamy
63. ,, N. C. Seshadri
64. ,, A. Ratnam
65. ,, R. B. Ramakrishna Raju
66. ,, V. C. Chudamani Deo
67. ,, P. Narsimha Appa Rao
68. ,, K. Sudarsana Rao
69. ,, Raja Sagi Suryanarayana Raju
70. ,, S. Ranganatha Mudaliar
71. ,, Vasudev Krishnaji Naik
72. ,, T. Veeraraghavulu
73. ,, G. Veerayya
74. ,, M. Venkata Raju
75. ,, Reddi Jagannadham
76. ,, P. Venkataravanappa
77. ,, Pala Venkatasubbayya
78. ,, Venkateshwara Rao.

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu : I beg to move.

"Add the following after the words 'Research institutions' in sub-clause (1) (q) of clause 4 :

'and to start or permit to start post-graduate courses'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెకంటేశ్వర్లు: Post graduate courses కు ఒక్క University Campus లో మాత్రమే అవకాశం ఉన్నది. College చదువులు అభివృద్ధి చెందిన తరువాత ఇతర సెంటర్లలో Research Institutes పెట్టడానికి అవకాశము కల్పించే ఉద్దేశముతోనే ఈ సవరణను ప్రతిపాదించాను. Post-Graduate Courses కు వచ్చేటప్పటికి ఆంధ్రా యూనివర్శిటీ అనుభవము చూసుకొన్నట్లయితే విద్యా సంస్థలు ఒక్క బెజవాడ, గుంటూరు ప్రాంతాల లోనే అభివృద్ధి చెందివున్నవి. అట్లా వున్నప్పటికి అక్కడ University ని ప్రారంభించడానికి వెనుకంజ వేస్తున్నారు. దానిలో అవకాశము కల్పించడం లేదు. అక్కడ వున్న విద్యార్థులు, కాలేజి ప్రిన్సిపాల్సు అందరు Post-graduate

courses ప్రారంభించాలని ఆందోళన చేస్తున్నారు. Start చేయడానికి అవకాశములు వున్నవి. పూర్తిగా యూనివర్సిటీ ఆధ్వర్యము క్రింద ప్రారంభించినప్పటికిమాకు అభ్యంతరము లేదు. అక్కడ Research Institutes పెట్టడానికి అనుమతించినపుడు Post-graduates courses ప్రారంభించవలసిన అవసరము ఎంతయినా వుందని అనుకొంటున్నాము. ఆ ఉద్దేశముతో ఈ సవరణచేయడం జరిగింది.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: అవసరంలేదు. విశ్వవిద్యాలయానికి స్వేచ్ఛవుంది. వారు ఎక్కడ కావాలంటే అక్కడ open చేయవచ్చును. దానికేమీ ఆక్షేపణ లేదు. మనము పెట్టడంవల్ల వారికి అనవసరముగా direction ఇవ్వడము అవుతుంది. మనం జోక్యము కలుగచేసుకొనవలసిన అవసరము లేదు.

Mr. Speaker: I shall put the amendment to vote.

Sri P. Sundarayya: I want division by counting of numbers, Sir.

వారు ప్రతిదానికి (No) అనే స్థితిలో వున్నపుడు మేము ప్రతిదానికి (Yes) అనక తప్పదు

మిస్టర్ స్పీకర్: Voting ఎందుకు?

శ్రీ పి సుందరయ్య: వోటింగు వుండాలి ఈ విశ్వవిద్యాలయాలను వారు తమ యిష్టమువచ్చినట్లు చేయదలచినారు. మేము 89 సవరణలు పెట్టాము. ఆ 89 ని record చేసి దానికి opposition అంతా అనుకూలముగా వుంది కాంగ్రెసువారు majority తో చేశారు అని ఒక్క సత్యము ప్రపంచానికి ఒక పర్యాయమే కాకుండా 89 పర్యాయములు చాటేదానికి ఈ division press చేస్తున్నాము.

Mr. Speaker: The question is:

"Add the following after the words 'Research institutions' in sub-clause (1) (q) of clause 4: 'and to start or permit to start Post-graduate courses'."

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarla: I demand division, Sir.

The House then divided: Ayes 36; Noes: 75.

The amendment was negatived.

Sri B. Sreeramamurthy: I beg to move:

"Delete sub-clause (i) of clause 2."

Mr. Speaker: Amendment moved.

Sri B. Sreeramamurthi: The sub-clause reads like this, Sir:

"(i) to transfer any or all the colleges or institutions maintained by the University to the administrative control of the Government on such conditions as it may determine;"

ఇందులో University తాలూకు రూపాన్ని మార్చడానికి ప్రభుత్వము చేస్తున్న ప్రయత్నానికి ఇది ఒక తార్కాణము క్రింద నేను భావిస్తున్నాను. The University shall be a residential teaching and affiliating University అని chapter (2) లో University అనే దానిక్రింద అన్ని కాలేజీలు ప్రభుత్వము తీసుకొనడానికి అవకాశము యిచ్చింది అంటే University కి affiliate అయి వున్న అన్ని కాలేజీలు ప్రభుత్వము తీసుకోవాలంటే ఇదివరలో మనము ఆమో దించిన దానికి ఇప్పుడు మనము చేయునది inconsistent గా వుందని మనవి చేస్తున్నాను. ఇందులో to transfer any or all the colleges or institutions maintained by the University అని ఉన్నది అన్ని affiliated Colleges కూడ ప్రభుత్వం తీసుకొనవచ్చును. క్లాజు 3 Sub-clase (2) లో మనము affiliated University గా వుండడానికి మనము ఆమోదించాము. Affiliated colleges గా వుండడానికి ఆమోదించినపుడు అన్ని affiliated colleges ఏరకముగా ప్రభుత్వము తీసుకొంటారు. ముందు ఆమోదించిన లక్ష్యానికి వ్యతిరేకముగా ఇక్కడ ఈ clause ను ఆమోదించడము జరుగుతున్నది. అందుచేత all the colleges అని ఉన్నంతసేపు అది సరికాదని ఇది out of order గా తీసివేయాలని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

*శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, ఇక్కడ ఉన్న టెక్నికల్ కాలేజీలు మెడికల్ కాలేజి, అగ్రికల్చరల్ కాలేజి యివన్నీ యూనివర్శిటీ అధ్వర్యాన నడుస్తున్నాయి. ఆటానమస్ బాడీగా ఉన్న యూనివర్శిటీ కంట్రోలుక్రిందఉన్న కాలేజీలను ప్రభుత్వం ఎందుకు తీసుకోవలసి వస్తుందో నాకు అర్థం కావడం లేదు. ఈ యూనివర్శిటీ అధ్వర్యాన నడుస్తున్న కాలేజీల విషయంలో ప్రభుత్వం ఏమి defects కనిపెట్టిందో చెప్పకుండ ప్రభుత్వ కంట్రోలు లోకి తీసుకొని ప్రభుత్వపు administrative bodies గా, ప్రభుత్వపు డిపార్టు మెంట్సుగా treat చేయడానికి యిది ఉద్దేశించబడినట్లున్నదిగాని అంతకంటె

వేరే ఏమీలేదు. ఈ కాలేజీలకు ప్రభుత్వం సహాయం చేయదలచుకుంటే ఆ విషయమై యూనివర్శిటీతో ఒక అగ్రిమెంటుకు రావచ్చును. ఆ కాలేజీలను అభివృద్ధిచేయుటకు డబ్బు యిస్తున్నాము. ఈ విధంగా నిర్వహించండి అని యూనివర్శిటీతో ప్రభుత్వం అగ్రిమెంటు చేసుకొనవచ్చును అటువంటిదేమీ లేకుండా ఈ కాలేజీలను ప్రభుత్వ కంట్రోలులోనికి తీసుకొంటే యిక యూని వర్శిటీకి మిగిలేదేమి ? అందువల్ల ఈ (i) సబ్ క్లాజును పూర్తిగా తీసివేయాలి. ప్రభుత్వం పెట్టిన standards ప్రకారం ఆ institutions ను యూనివర్సిటీ నిర్వహించలేకపోతే చర్య తీసుకొనుటకు ఇందులో క్లాజెస్ ఉన్నవి Inspection, enquiry చేయించడం—యీ అధికారాలు ఎప్పుడూ ఉన్నవి. యీ అధి కారాలను పెట్టుకొని కూడా యీ Institutions ను ఎందుకు తీసుకొన వలెనో నాకు అర్థం కావడంలేదు. అక్కడ ఉన్న academic atmosphere ను చెడగొట్టే ఉద్దేశంతో తీసుకురాబడుతున్నట్లున్నది. లేనిచో, అక్కడ ఉన్న system లోని deffect చూపెడుతూ—యీ కారణమువల్ల తీసుకొన్నామంటే అర్థము అయ్యేది. కారణాలు చెప్పకుండ ఆంధ్రలో ఉన్నది కాబట్టి ఆ విధంగా క్లాజు యిక్కడ కూడా పెడతామనుట సమంజసంకాదు. ఇక్కడ ఉన్న సిస్టమును మార్చకుండా ఉండుటకు యీ సబ్ క్లాజును తీసివేయాలని కోరు తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఇది extreme contingenciesకోసం పెట్టాము. అంతే గాని వేరే intentions ఏమీ లేవు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : నేను point of order raise చేశాను. దానిమీద రూలింగ్ యిచ్చిన తరువాత మీ యిష్టము వచ్చినట్లు చేయండి.

మిస్టర్ స్పీకర్ : దానిని మీరు specific గా mention చేయలేదు. మీ ఉపన్యాసంలో point of order అన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : కాదు. ఈ క్లాజుకు యిచ్చిన అమెండ్ మెంట్ గురించి నేను మాట్లాడనే లేదు. నా point of order మీదనే మాట్లాడాను. తరువాత నరసింగరావుగారు లేచిన సందర్భములో యిదే point of order మీద మాట్లాడుతారని అనుకొన్నాను. అందుచేత point of order ఉన్నది. దానిని గురించి రూలింగ్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్ : వారు అనేది "The University shall have the following objects and powers" అని. యూనివర్శిటీ యొక్క స్వభావంలో 3 వ క్లాజులోని రెండవ సబ్ క్లాజులో "The University shall be a Resi-

dential, Teaching and Affiliating University" అని ఉన్నది. దానికి దీనికి సంబంధం లేదు. Affiliating University అయినా Teaching University అయినా, Residential University అయినా కాలేజీలు అన్నీ యూనివర్శిటీ కంట్రోలు క్రింద ఉండాలని ఎక్కడా లేదు. గవర్నమెంటు కాలేజీలైనా affiliate అవుతున్నవి. ఆంధ్రలో అట్లా ఉన్నది. రాజమండ్రి బెజవాడ కాలేజీలు ఉన్నవి. అనంతపురం ఇంజనీరింగ్ కాలేజి ఉన్నది. So, it is not inconsistent and therefore, I rule out the point of order.

Mr. Speaker: The question is:

"Delete sub-clause (i) of Clause 4."

The amendment was negatived.

Sri B. Sriramamurthi demanded a poll and the House divided.

Ayes: 34 Noes: 73

The amendment was negatived.

Sri S. V. K. Prasad (Channur): Sir, I am not moving Amendment No. 11.

Mr. Speaker: The question is:

That Clause 4 do stand part of the Bill.

The motion was adopted.

Clause 4 was added to the Bill.

Clause 5.

Mr. Speaker: The question is:

That Clause 5 do stand part of the Bill.

The motion was adopted

Clause 5 was added to the Bill.

Clause 6.

Mr. Speaker: Amendments Nos. 12 to 17 may be moved together.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

"Add the words 'and creed and political opinion' in the title of clause 6"

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move:

"Add the words 'political opinions' after the word 'sex' in line 6 of Clause 6".

Sri S. V. K. Prasad: Sir, I beg to move:

"Add the words 'creed or political opinion' after the word 'race' in line 5 of clause 6".

Sri B. Sriramamurthy: Sir, I beg to move:

"Add the words 'political opinion' after the word 'caste' in line 6 of clause 6."

Sri J. Ananda Rao: Sir, I beg to move:

"Add the words 'political thought' after the words 'place of birth' in line 6 of clause 6."

Sri B. Rathnasabhapathi: Sir, I beg to move:

"Add the words 'political opinion' after the words 'place of birth' in line 6 of clause 6."

Mr. Speaker: Amendments moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, నేను ఈ సవరణ ప్రతిపాదిస్తున్నాను. మొట్టమొదట 'creed' అని పెట్టి తరువాత తీసివేశారు. అది ఉండవలెనని మొదట అభిప్రాయం ఉన్నా, సెలెక్టు కమిటీలో drop చేశారు. అది ఉండటం అవసరం. Political opinions ఉన్నవారిని అనేక సందర్భములలో victimise చేయుట జరుగుతోంది. వారికి హక్కు క్రింద political opinion ఉన్నప్పటికీ, స్కూలులో admission కు అవకాశంలేకపోతే, higher studies కు నష్టం వస్తోంది. అనేక సందర్భాలలో ప్రిన్సిపాల్సుకు తమకు యిష్టంలేనివారుంటే 'political opinion' అని (ఇంకొక కారణం చెప్పనక్కరలేకుండా) తీసివేస్తారు. కాబట్టి 'political opinion' అనే కారణం చెప్పి తీసివేయడానికి వీలులేకుండా చూడాలి. చదువుకునేటప్పుడు విద్యార్థులకు అనేక రాజకీయ అభిప్రాయాలుండవచ్చును. కాలేజీలలోకి వచ్చిన తరువాత వారికి కొన్ని రాజకీయ అభిప్రాయాలు ఏర్పడతాయి. మొట్టమొదట అభిప్రాయాలు లేనందువల్ల ఉంచడం, తరువాత కొన్ని అభిప్రాయాలు ఏర్పడితే, అవి పనికిరావనటం సమంజసం కాదు. ఇది ఎల్లా ఉన్నదంటే ఒకరిని "నీవు అబద్ధం ఆడవద్దు, అబద్ధమాడకుండా ఉండటం నేర్చుకో; కాని బడిలో అమలుజరుపవద్దు, బయటకు వెళ్ళి అమలు

జరుపు" అన్నట్లుగా ఉన్నది. Classes లో political theories అన్నీ చెబుతారు. వాటిని విద్యార్థులు అర్థంచేసుకొన్న తరువాత, వాటిని కార్యాచరణలో పెడతామంటే education లో politics పెట్టవద్దు, చదువు అయిన తరువాత ఉపయోగపరుచుకొనండి—అంటారు. నాకు యిదే అనుమానం. 'సత్యంవద, ధర్మంచర' అని ఉంటే యిది బడిలో కాదు, బయటకు పోయిన తరువాత ఆచరించండి అంటే ఎట్లా ఉంటుందో, యిదికూడ అట్లాగేఉన్నదని అనుకొంటున్నాను. 'Political Opinion' ఉన్నందువల్ల ఎవరినీ disqualify చేయకూడదు. 'Creed' ఏదైనా ఉండవచ్చు. అటువంటివారిని కూడ చేర్చుకొనే అధికారం "as a right" ఉండాలని, యిది disqualification గా ఉండకూడదని మనవి చేస్తూ యీ సవరణను ప్రతిపాదిస్తున్నాను—

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా! యూనివర్శిటీలలో టీచ్ చేసే అధ్యాపకులకు ఎకడమిక్ ఫ్రీడమ్ ఎంతవరకు ఉండాలి, దానిమీద ఎంత రిస్ట్రిక్షన్ ఉండాలి, అన్నది చాలా ప్రధానమైన సమస్య. ముఖ్యముగా ఉస్మానియా విశ్వవిద్యాలయములో యీ పొలిటికల్ ఒపినియన్స్‌ను హోల్డుచేసే ప్రొఫెసర్స్‌ను లెక్చరర్సును విక్టిమైజ్ చేయటం జరుగుతున్నది. ఈ మధ్యనే ఒక సర్క్యులర్, కూడ ఇస్యూచేయటం జరిగింది. "మీరు ఏ పొలిటికల్ అభిప్రాయం కలిగినవారు? మీరు దేనికి సంబంధించినవారు?" అని అడిగి ఉన్నారు. ఈ విధంగా అడగవలసిన అవసరం ఎందుకు కలిగిందో నాకు అర్థం కావటంలేదు. గవర్నమెంటులో ఉన్న మంత్రులకుగాని, గవర్నమెంటుకుగాని, ఏ ప్రొఫెసర్‌తోనైనా ఏ లెక్చరరుతోనైనా పడకపోతే ఆయన ఆ యూనివర్శిటీలో ఎంత గొప్పవారైనా, ఆయన ఎకడమిక్ ఫీల్డులో తన పొలిటికల్ అభిప్రాయాలను ఏమాత్రం తీసుకురాకుండా, చాలా చక్కని అధ్యాపకుడుగా ఉన్నప్పటికీకూడా, అటువంటి వారిని కేవలం స్వంత తగాదాలవలన, స్వంత భేదాలవలన, విక్టిమైజ్ చేసేదానికి అవకాశం ఉంటుంది. అందువల్ల "పొలిటికల్ ఒపీనియన్ అండ్ క్రీడ్" అన్న రెండు పదములు పెట్టటం చాలా అవసరము. ఈ సందర్భంలో "ఎకడమిక్ మేన్" అన్న పుస్తకంలో వ్రాసిన మాటలను చదివి వినపించదలచుకొన్నాను.

"The College or University teacher is a citizen, a member of a learned profession and an officer of an educational institution. When he speaks or writes as a citizen, he should be free from communal censorship, or discipline but his special position in the community imposes special obligations."

ఇది ఎడ్యుకేషన్‌మీద అథారిటీగా ఉన్న ఒక గొప్ప విద్యావేత్త చెప్పిన విషయము. యూనివర్శిటీ వ్యవహారంలో, తన టీచింగ్ వ్యవహారంలో, క్లాస్ రూంలో, యూనివర్శిటీ ఏరియాలో యాక్టివ్ పాలిటిక్స్ డిస్కస్ చేయటం, విద్యార్థులలో ఇన్‌ఫ్లుయన్స్ చేయడం—ఇలాంటివి జరిగితే, ఎవరూకూడ ఇలాంటివి జరగనివ్వ వచ్చునని అనటానికి వీలులేదు. కాని, వారికిఉన్న పొలిటికల్ ఒపీనియన్‌ను, యూనివర్శిటీ బయట వారికుండే లైక్స్‌ను, డిస్‌లైక్సును దృష్టిలో పెట్టుకొని గొప్పగొప్ప వాళ్ళను మంచివాళ్లను డిస్క్రిమినేట్ చేసి, వాళ్ళను విక్టిమైజ్ చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి "క్రీడ్ అండ్ పొలిటికల్ ఒపీనియన్" అన్న పదాలను చేర్చాలని ఇచ్చిన సవరణను తప్పకుండా మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను. యూనివర్శిటీలో ఎవరైనాగాని, ప్రొఫెసర్ అయినా, లెక్చరర్ అయినా, విద్యార్థి అయినా, యాక్టివ్ పాలిటిక్స్ ప్రచారంచేస్తే వాళ్ళను సరిదిద్దటానికి యూనివర్శిటీలో ఎన్నో బాడీస్ ఉన్నాయి. సిండికేట్ ఉంది. సెనేటు మెంబర్సు ఉన్నారు. వైస్ ఛాన్సలర్ ఉన్నారు. యూనివర్శిటీ అటానమస్‌బాడీ. వీరంతా అటువంటి వారిని విచారణ జరిపి, ఏమైనా చేయవచ్చునుగాని, ఎటువంటి విచారణ జరపకుండా, యీ విధంగా బయటివాళ్ళ ఇన్‌ఫ్లుయన్స్‌వల్ల విక్టిమైజ్ చేస్తే యూనివర్శిటీలో ఉండే ఎకడమిక్ ఎట్‌మాస్‌ఫియర్‌ను చెడగొట్టడం జరుగుతుంది. అందులో పాలిటిక్స్ తీసుకురావటం జరుగుతుంది. కాబట్టి పొలిటికల్ ఒపీనియన్ అండ్ క్రీడ్ అన్న పదములను చేర్చవలసిందిగా కోరుతున్న యీ సవరణను మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. ఎవరైనా యూనివర్శిటీ వాతావరణమును చెడగొట్టి, అందులో యాక్టివ్ పాలిటిక్స్ తీసుకువస్తే, వారిపై చర్య తీసుకోవడానికి యీ సవరణ అంగీకరించినంత మాత్రమున అభ్యంతరము ఉండదు. అందుకేమీ యీ సవరణ అడ్డుగా ఉండదు. కేవలం వారికి పొలిటికల్ అభిప్రాయాలు ఉన్నంతమాత్రమున వారిని నిషేధించటం సమంజసమైనదికాదు కనుక మంత్రిగారు యీ సవరణ అంగీకరించాలని కోరుతున్నాను.

*శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సవరణ. ఈ సవరణలో ఉన్న విషయాలు, ఇదివరకు ఉన్నటువంటి చార్టర్‌లోఉన్నవి. ఈ విషయాలను సెలక్ట్ కమిటీ సమావేశాలలో మంత్రిగారి దృష్టికితీసుకువచ్చినప్పటికీ వారు అంగీకరించటంజరగలేదు. మనం ప్రపంచంలో ఉన్న వివిధవిశ్వవిద్యాలయాల్లో ఉన్న అనుభవాలను చూస్తే, వాటిల్లో ఒకే రాజకీయ అభిప్రాయములు కలిగినవారే కాకుండా, విభిన్న రాజకీయ అభిప్రా

యాలకు చెందిన ప్రముఖులు, విద్యావేత్తలు అధ్యాపకులుగా ఉన్నారనే విషయం మనకు తెలుస్తుంది. వివిధ, విభిన్న రాజకీయ అభిప్రాయములు గలిగిన ప్రముఖులందరిని, ఈ యూనివర్శిటీలో ఇముడ్చుకోటానికి అవకాశం కలగజేసే విధంగా మనం యీ చట్టాన్ని చేయవలసి ఉన్నది. ఒక విశాలమైన విద్యా సంస్థకు సంబంధించి, విశ్వవిద్యాలయానికి సంబంధించి, విభిన్న రాజకీయ అభిప్రాయాలకు సంబంధించిన వారందరిని ఇముడ్చుకోటానికి అవకాశం కలగజేస్తే మనం సక్రమమైన పని చేసినవారము అవుతాము. లేకపోతే మనం సంకుచిత భావాన్ని ప్రకటించినట్లు అవుతుంది ఇదివరకే, ఉస్మానియా యూనివర్శిటీ చార్టర్‌లో, 7 వ క్లాజులో "కేస్ట్ అండ్ క్రీడ్" అని పెట్టారు. కనీసం పొలిటికల్ ఒపీనియన్ అన్న పదం పెట్టకపోయినా, క్రీడ్ అన్న పదం పెట్టారు. క్రీడ్ అన్న పదం అయినా యీ బిల్లులో పెట్టాలని సెలెక్ట్ కమిటీలో మేము వాదించినప్పటికీ, మంత్రిగారు అంగీకరించలేదు. చార్టర్‌లో ఉన్న క్రీడ్ అన్న పదాన్ని కూడ జాగ్రత్తగా యీ బిల్లులో లేకుండా తొలగించారు. కనుక "పొలిటికల్ ఒపీనియన్ అండ్ క్రీడ్" అన్న పదాన్ని చేర్చాలనే యీ సవరణను మంత్రిగారు తప్పకుండా అంగీకరించి, ఒక క్రొత్త పద్ధతిని నిర్మించాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అసలు, యీ పొలిటికల్ ఒపీనియన్ ఎవరికీ ఉండటానికి వీలులేదు. ఈ బిల్లులో ఉన్న క్లాజులో

"No person shall be excluded from holding any office in the University or from membership of any of the authorities of the University or from admission to any degree, diploma or other distinction or course of study, on grounds only of religion, race, caste, sex, place of birth or any of them."

అని ఉంది. అందుచేత ఏ ఆఫీసుహోల్డర్‌కు కూడా పొలిటికల్ ఒపీనియన్ ఉండటానికి వీలులేదు. కాని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్సుగా, లెక్చరర్స్‌గా ఉన్నవారు బాగా చదువుకొన్నవారు. బహుశా చాలా వయస్సు కూడ సంపాదించిఉంటారు. అసలు, ఏ రకమైన రాజకీయ అభిప్రాయం లేకుండా ఉన్నటువంటి మనిషి దేశంలో ఉన్నాడని చెబితే, దానిని నేను నమ్మటానికి సిద్ధంగా లేను. అందరికీ ఒక పొలిటికల్ ఒపీనియన్ ఉంటుంది ఆఫీసర్స్‌కు కూడ పొలిటికల్ ఒపీనియన్ ఉండితీరుతుంది. అందరికీ ఎలాగూ పొలిటికల్ ఒపీనియన్ ఉంటుంది కాబట్టి "పొలిటికల్ ఒపీనియన్ ఉండవచ్చు" అని యీ బిల్లులో పెట్టటంలో తప్పేమీలేదు. అసలు, పొలిటికల్ ఒపీనియన్ లేనటువంటి మనిషిని

ఊహించటం కష్టం. "పొలిటికల్ అభిప్రాయం ఉండటం" అన్నది ఒకటి, "ఆ అభిప్రాయాన్ని అమలుచేయటం" అన్నది ఒకటి—యీ రెండువిషయాలు ఉన్నవి. పొలిటికల్ ఒపీనియన్‌ను అమలుచేయక పూర్వం దానిని గురించి ప్రచారం కూడ చేయవచ్చు. కాని ప్రచారం చేయకుండా, అమలుచేయకుండా ఉన్నటువంటి సందర్భాలు తప్పకుండా యూనివర్శిటీలో ఉంటాయి. రాజకీయాలలో ప్రఖ్యాతి గాంచిన పెద్దలు యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్‌గా ఉన్నటువంటి సందర్భాలు అనేకం ఉన్నాయని మనకు తెలుసు. వారిలో ఏ ఒక్కరూ యూనివర్సిటీలో రాజకీయాలు ప్రవేశపెట్టలేదు రాజకీయాలు ప్రవేశపెట్టకుండా, రాజకీయఅభిప్రాయాలను ఉంచుకోవటం సాధ్యంఅవుతుంది. అసలు, రాజకీయ అభిప్రాయమే లేనివారు ఉంటారంటే, అది నిజాన్ని ప్రత్యేకంగా మరుగుపర్చటమే అవుతుంది. ఉన్నదానిని ఉంచటానికి అవకాశంఇవ్వడి. లేనిదానిని ప్రవేశపెట్టమని నేను చెప్పటంలేదు. ఆఫీస్‌హోల్డర్సు కూడ పొలిటికల్ ఒపీనియన్ ఉన్నటువంటి వ్యక్తులే. 'అందరూ పొలిటికల్ ఒపీనియన్ లేనటువంటి వ్యక్తులు' అని అంటే, అది మనకుమనమే దగాచేసుకొన్నట్లు అవుతుంది. అందుచేత వారికి ఎలాగ అభిప్రాయం ఉంది కాబట్టి, దానియొక్క ఆస్కారం కూడ మీరు యీ బిల్లులో కల్పించండి లేకపోతే ఆత్మవంచనకు మాత్రమే ప్రోత్సహించిన మనుష్యులు అవుతారని నేను మనవిచేస్తూ, యీ సవరణను ప్రతిపాదిస్తున్నాను.

* శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం): ఇది చాలా ముఖ్యమైన సవరణ. అసలు, ఇదివరకు ఉన్న "క్రీడ్" అన్న పదాన్నికూడ యీ బిల్లులో తీసి వేయటం జరిగింది. ఆ పదాన్ని చేర్చవలసిందిగా మేము ఎంత వాదించినా, మంత్రిగారు అంగీకరించలేదు. అన్ని పదాలు చేర్చి "పొలిటికల్ ఒపీనియన్ అండ్ క్రీడ్" అన్న పదాలు చేర్చకపోవటంలో ఉపయోగం ఏమిటో నాకు అర్థం కావటం లేదు. ఆ పదాలు చేర్చమంటే "అవి అవసరంలేదు, ఎందుకు?" అని మంత్రిగారు చెప్పవచ్చును. అటువంటప్పుడు "రెలిజియన్" మొదలగు మాటలన్నీ ఎందుకు పెట్టారు? అవన్నీ పెట్టి, "పొలిటికల్ ఒపీనియన్ అండ్ క్రీడ్" అను మాటలు చేర్చవలసిన అవసరం లేదని అనటంలో ఏమాత్రం సబబులేదు. ఈ మాటలు చేర్చకపోవటంలో నాకు గట్టి అనుమానం కలుగుతోంది. ఏమైనా డిస్క్రిమినేషన్స్ చూపించటానికి అవకాశం కల్పించుకొనుటకు, ఈ మాటలను చేర్చుటములేదేమో ననే అనుమానను నాకు కలుగుతున్నది. ఈ విధంగా డిస్క్రిమినేషన్ చూపించిన ఘటనలు ఇదివరకు అనేకం జరిగాయి. ఈ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆ విధంగా డిస్క్రిమినేట్ చేయుటం జరిగింది

కొందరిని వారికున్న పొలిటికల్ ఒపీనియన్‌ను దృష్టిలో పెట్టుకొని, ఉద్యోగాల లోకి తీసుకోకుండా, లెక్చరర్‌గా తీసుకోకుండా పోవటం జరిగింది. ఇది ఎన్నాళ్ళ క్రిందటనో జరిగిందికాదు. గతసంవత్సరం జరిగిన విషయమే ఇంత క్లియర్‌గా ఉదాహరణలు మన ముందర ఉన్నప్పుడు యీ పొలిటికల్ ఒపీనియన్ అన్నమాట అవసరంలేదని చెప్పటం నాకు అర్థంకాకుండా ఉంది ఈ విధంగా డిస్క్రిమినేషన్ చేయటానికి అవకాశం ఉంచుకొనటం కొరకే, మంత్రిగారు యీ సవరణను ఒప్పుకోవటం లేదని నేను చెప్పదలచుకొన్నాను. కాబట్టి డిస్క్రిమినేషన్ చేయటానికి వీల్లేకుండా, మంత్రిగారు యీ సవరణను తప్పకుండా అంగీకరించాలని కోరుతున్నాను.

* శ్రీ జె. ఆనందరావు (మెట్‌పల్లి) : అధ్యక్షా, నేను నా సవరణగురించి మాట్లాడేముందు ఒక విషయం చెప్పదలచుకొన్నాను. మీరు పేర్లు తెలిసిన వారినే ముందర మాట్లాడటానికి పిలుస్తున్నారు. పేర్లు తెలియనివారిని పిలవటం లేదని చెబుతున్నాను. ఇప్పుడు నేను ప్రవేశపెట్టిన సవరణ, నాకంటె ముందు మాట్లాడినవారు ఇచ్చిన సవరణ దాదాపు ఒకటే. పదములలో భేదము ఉన్నప్పటికీ అందులో ఉన్న భావం ఒకటే. కేవలం వారికి పొలిటికల్ ఒపీనియన్ ఉన్నదనే భావంతో అటువంటివారిని డిస్క్రిమినేట్ చేసే పద్ధతి లేకుండా చేయటానికి యీ సవరణ ప్రవేశపెట్టబడింది, కాని ఇదివరకునుండి జరుగుతున్న సంఘటనలు చూస్తే, కొందరిని ఇటువంటి విచక్షణ చూపి, డిస్క్రిమినేట్ చేయటం జరిగింది. ఆ విధంగా డిస్క్రిమినేట్ చేయబడిన వారి పేర్లు ఇక్కడ ఉదాహరణగా చెబితే, మళ్ళీ వారిని విక్టిమైజ్ చేస్తారనే ప్రమాదం ఉన్నదిగనుక, వారి పేర్లు చెప్పటానికి వెనకాడుతున్నాము. ఒక, సందర్భంలో, యీ విధంగా డిస్క్రిమినేట్ చేసి, ఒక విద్యార్థికి ఉద్యోగం లేకుండా చేశారని, ఇంతకుముందు జరిగిన శాసనసభాసమావేశంలో ముఖ్య మంత్రికి తెలియజేయగా, వారు దానికి సమాధానము చలోక్తిగా చెబుతూ "ఆ విధంగా మేము డిస్క్రిమినేట్ చేస్తే మీకు నష్టమేమి వచ్చింది ? మీ పార్టీకి బలం వచ్చిందికదా ?, మీకు హోల్‌టైమ్ వర్కర్ దొరికినారుకదా?" అని సుళువుగా, తేలిగ్గా అన్నారు. ఇది చాలా విచారకరమైన విషయము. ఇది చాలా శోచనీయమైన విషయము. ఇది చాలా అభ్యంతరకరమైన విషయము కూడ.

ఏపార్టీవారైనాసరే, వారు ఏ భావములు పెట్టుకున్నప్పటికినీ, మేము మాత్రము పక్షపాతబుద్ధితోనే discriminate చేస్తూ వ్యవహరిస్తాము— అని

ప్రభుత్వంవారు స్పష్టముగా ఒప్పుకుంటున్నారు. అట్టి అభిప్రాయములుకలవారు ఎవరో పేర్లు చెప్పమంటున్నారు. చెప్పటానికి అభ్యంతరము లేదు. కాని వారిని victimise చేసే ప్రమాదం ఉన్నది. ఇది జరిగింది ఒక్క students విషయము లోనేకాదు. Lecturers విషయములోను, ఇతర యూనివర్సిటీ staff విష యములోను ఇదే మాదిరి ప్రవర్తన జరిగింది. అందువల్ల యిందులో తప్పకుండా మార్పు చేయాల్సిందేనని అంటున్నాను. ఇప్పుడు యీ క్లాజులో తేవలసిన మార్పు ఏమిటంటే, కుల, మత, వర్ణ, వర్గ విచక్షణ అనేది లేకుండా difference of ideologies కు సంబంధము లేకుండా అందరినీ ఒకేవిధముగా సమానస్థాయిలో ఉద్యోగాల విషయములోగాని, promotions ఇచ్చు విషయ ములోగాని, చూడాలని ఉండాలి. అట్లా చేసినప్పుడే ఈవిషయములో ప్రభుత్వం మీద సంపూర్ణ విశ్వాసము ఉండగలదు. ఇప్పటివరకు అంతా సమానస్థాయిలో చూస్తామని ప్రభుత్వం చెప్పడమే కాని అచరణ మాత్రము దానికి భిన్నంగా వున్నది. విద్యాశాఖ మంత్రిగారు సెలక్టు కమిటీ స్టేజిలో "యీమాటను వ్రాస్తేనేమి, వ్రాయకపోతేనేమి, అందరినీ సమానంగానే చూస్తామని అంటు న్నాముకదా, అది అక్కరలేదు" అని వాదించారట. విశ్వవిద్యాలయము అనగా ఒక విద్యా కేంద్రం. అది students ను చేర్చుకోవడము విషయములోను, appointments, promotions విషయములలోను జాతివిచక్షణ లేకుండా అర్హతలను చూడవలసిన స్థలం. అలాంటప్పుడు విద్యాశాఖ మంత్రిగారు ఎందు వల్ల పక్షపాతవైఖరి అవలంబించదలచారో అర్థం కావడంలేదు. వారుయిక్కడ oral గా చెప్పేది చాలా బాగానే ఉన్నదికాని, ఆచరణలో మాత్రము భేదము కనబడుతున్నది. Co-operative Societies విషయంలోను, అభివృద్ధికార్యక్ర మములలోను పార్టీవిభేదములు విడనాడి, అందరు సహకరించాలి, జాతీయ పురోభివృద్ధికి తోడ్పడటానికి అందరినీ తీసుకుంటామని చెప్పారు. అందుకు ప్రభుత్వ పార్టీవారు తప్ప తక్కిన పార్టీవారుపోతే, వారిని తీసుకోకుండా కలెక్టరుమీద, తహశ్శీల్దారు మీద తప్పు నెట్టడము, తప్పించుకునిమాట్లాడడము కనబడుతున్నది. కాబట్టి ప్రభుత్వమువారి వైఖరి పాక్షికంగా ఉన్నదని చెప్పవలసి వస్తున్నది. అట్లాగే యూనివర్సిటీలలో కూడా జరుగుతున్నది. Co-operative సమస్య, జాతీయ విస్తరణ కార్యక్రమములు అన్నిటిలో కూడ జరుగుతున్నది. కలెక్టర్లకు, తహశ్శీల్దార్లకు secret గా circulars జారీ చేస్తున్నారు. వారి పార్టీవారిని తప్ప మరొక పార్టీవారిని తీసుకోవద్దని circulars జారీచేయడం జరిగింది. (Interruption). వ్రాయలేదని మంత్రిగారిని చెప్పమనండి. కావాలంటే ఎన్నో ఉదాహరణలు చెప్పటానికి సంసిద్ధుడను. వ్రాయకపోతే యిలాంటి విధానము కనబడకుండా వుండేదేనని చెప్పవచ్చు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పేది అంతా యీ బిల్లుకు సంబంధించినది కాదు. అంతా irrelevant విషయము చెబుతున్నారు. బిల్లుకు సంబంధించిన విషయములు మాట్లాడండి.

శ్రీ జి. ఆనందరావు: నేను చెప్పేది అంతా relevant యే. Co-operation యిచ్చే విషయములో మా పార్టీవారికి గాని, ప్రజలకుగాని ఏలాంటి అభ్యంతరములేదు. పక్షపాత వైఖరి కాకపోతే, మా పార్టీవారిని ఎందుకు తీసుకోరు అని అడిగితే "మీ పార్టీవారు Co-operate చేస్తామని చెప్పి చేయలేదు గనుక తీసుకోలేదు" అంటారు. లేకపోతే కలెక్టర్లమీద, తహశీల్‌దార్లమీద తప్పు తోసివేయడం జరుగుతున్నది ఇది ప్రభుత్వ విధానములో ఒక పరిపాటిగా అయిపోయింది. "పక్షపాత వైఖరిని కనబరచము" అని హామీ యివ్వమనండి. మంచి qualified students ఉంటే, అందులో M. A., Ph. D. ప్యాసు అయిన వారు ఉంటూంటే కూడా వారిని కాదని తమ పార్టీవారికి కావలసిన విద్యార్థులను మాత్రమే తీసుకుంటున్నారు. ఎవరెవరి విషయములో ఏఏ విధముగ జరిగిందో ఉదాహరణలు యివ్వటానికి తయారుగ ఉన్నాను. అవసరమని తోస్తే, నిజ పరిస్థితి విచారించాలంటే, C. I. D. వారిని పంపించండి. అంతా రుజువు అవుతుంది. మంచి qualified candidates యొక్క గొంతులు కోసివేశారు. వాళ్లకు prospects లేకుండా పోయినవి. వాళ్ల జీవితము పాడుచేశారు. అందువల్ల ఇప్పుడు నేను మనవి చేయదలచింది యేమిటంటే యీ మాటలు యిందులో వ్రాయమని కోరుతున్నాను. మంచి విద్యావేత్తలు highly qualified hands ఉన్నారు వారందరికీ ఉద్యోగాలు యివ్వమనండి. పక్షపాత బుద్ధిని, వైఖరిని మార్చుకోమనండి. అన్ని రంగాలనుంచి సహకారము దొరుకుతుందని గట్టిగా చెబుతున్నాను. Blocks కు సంబంధించిన వారు, Local Boards కు సంబంధించిన వారు, Teachers, వగైరాలు ఎంతోమంది ఉన్నారు. వారందనీ ప్రక్కకు నెట్టివేశారు. వారందరికి Syndicate లో స్థానమివ్వండి, వారివల్ల ఏదైనా దోషము కనబడితే వారిని శిక్షించండి. అభ్యంతరము లేదు. దీనికంతటికి యీబిల్లులోనే సరియైన మార్గము చూపించండి అందరినీ సమాన దృష్టితో చూడమనండి. వీటికన్నింటికీ సరియైన మార్గము కనబడాలి గనుక యీ బిల్లులో యీ మాటలను చేర్చమని కోరుతూ యీ సవరణను బలపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు . అధ్యక్షా, ఆంధ్రయూనివర్శిటీ యాక్టులో "Creed" అనే పదము title లో కాకుండా body లో కూడ చేర్చబడియున్నది.

యీ బిల్లులోనుంచి అలాంటి యీ పదము ఎందువల్ల ఎత్తివేయవలసి వచ్చింది? కనీసము యీ 'creed' అనే పదమునైనా బిల్లులో చేర్చమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Religion కు, creed కు భేదము ఏమిటంటారు ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : రెంటికీ భేదము ఉన్నది. లేకపోతే యీ రెండుమాటలు బిల్లులో చేర్చియుండేవారేకాదు. ఇతర యాక్టులలో ఉండగా యిందులోనుంచి ఎందుకు తీసివేశారు ? మొట్టమొదట ఆంధ్ర యూనివర్శిటీ యాక్టులో ఉన్నది.

Mr. Speaker : Please explain the difference so that the House may understand and distinguish between the words 'Religion' and 'Creed'.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Creed అంటే political creed గా కూడ ఉంటుంది Difference ఉన్నది గనుకనే, ఈ రెండుమాటలు చేర్చారు. ఆనాడు ఆంధ్ర యూనివర్శిటీ యాక్టును రూపొందించేటప్పుడు మంచి విద్యావేత్తలు, మేధావులు అయిన డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ సి. ఆర్. రెడ్డిగారలు యీ రెండుపదములు విడివిడిగా చేర్చడానికి ఎందువల్ల ఒప్పుకున్నారో ఆలోచించండి. ఏభేదము లేకపోతే ఎందువల్ల చేర్చారు? ఇప్పుడు ఎందువల్ల తీసివేస్తున్నారు ? వీటినిగురించి ఏదో implication ఉండబట్టే వారు దూరము ఆలోచించి ఈ పదములను చేర్చడానికి ఒప్పుకున్నారు. Creed అన్నప్పుడు అందులో politics కూడా involve అయిఉంటాయి.

Religion may also be a creed. కాని, అందులో political nature ఏమి ఉండదు.

మిస్టర్ స్పీకర్ : 'Political' అని చేర్చుతున్నారుగదా !

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అది నిజమే. Madras University Act లో కూడ 'political opinion' అనే మాటలు ఉన్నవని తెలుస్తున్నది.

శ్రీ జె. వి. నరసింగరావు : కేరళ యూనివర్శిటీ బిల్లులో ఉన్నదిగదా !

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కేరళ బిల్లులో ఉన్నదంటే, ముఖ్యమంత్రిగారు 'It is not a law for us' అని అన్నారుగదా! పట్టాభిరామారావుగారు కూడ అదే చెబుతూఉంటారు. వారు మొదటినుంచీకూడ యిది ఎక్కడను లేదు గనుక మేము వ్రాయము అని అంటూఉంటారు. కాని ఇన్ని యాక్టులలో ఉన్నప్పుడు యీ యాక్టులో ఎందువల్ల తీసివేస్తున్నారో, వారి ఉద్దేశము

ఏమిటో తెలుపకుండా అమాయకముగ ఎత్తివేస్తారా అని అనుమానము కలుగుతున్నది. అందువల్ల యీ విషయమునుగురించి బాగుగ ఆలోచించవలసి ఉన్నది. మొన్నటివరకు డాక్టర్ గోపాలరెడ్డిగారు కూడ Pro-Chancellor గా ఉండియున్నారు. పట్టాభిరామారావుగారు కూడ ఉన్నారు. ఇలాంటివారు ఉన్నప్పుడు వీరు politics దృష్టి లేకుండానే వ్యవహరించారా ? Politics తో సంబంధము పెట్టుకోకుండానే వీరు ఇక్కడకు మంత్రులుగావచ్చి కూర్చున్నారా? Vice-Chancellor గా ఉన్నవారు, Pro-Chancellor గా ఉన్నవారు political beings గా వచ్చికూర్చున్నారు. అలాంటివారు ఉద్యోగాలు యిచ్చేటప్పుడు అభ్యర్థులు ఏ creed కు చెందినవారైనా సరే న్యాయముగ వ్యవహరించవలసి వుంటుంది. "ఏ creed కు సంబంధించినవారైనా సరే రాజకీయాలకు సంబంధము పెట్టుకోనంతవరకు discriminate చేయము అని చెప్పటానికి ప్రభుత్వానికేమి అభ్యంతరముఉంటుంది? ఉద్యోగాలుయిచ్చేటప్పుడు, Students కు admission ఇచ్చే విషయములో మేము discriminate చేయము అని చెప్పవలసిన భారము వారిమీద ఉంటుంది. Socialist Party నాయకుడు అయిన రత్నసభాపతిగారు కూడ ఒక విషయము చెప్పారు. Labour Party Chairman గా ఉన్న హెరాల్డ్ లాస్కీ ఒక పెద్ద రాజకీయవేత్త. అలాంటి వ్యక్తి యూనివర్సిటీలో ఎక్కువ బాధ్యతగల పదవిలో ఉండి, రాజకీయాలతో సంబంధములేకుండా వ్యవహరించలేదా ? అలాంటివి అనేక ఉదాహరణలు ఉన్నవి. అట్లా మన యూనివర్సిటీలలో జరగడములేదు గనుక, మేము అనుమానపడి చెప్పవలసి వస్తున్నది. ఇదివరకు పక్షపాత బుద్ధితో వ్యవహరించారు గనుక చెప్పవలసి వస్తున్నది. రాజకీయాలతో సంబంధము లేకుండా ఉండవలెనని Osmania University Act లోను Madras University Act లోను ఉన్నది. అలాంటప్పుడు యిలాంటిక్లాజును మంత్రిగారు ఎందువల్లప్రవేశపెడుతున్నారో అర్థముకాలేదు. "మేము చెబుతున్నాముగదా, బిల్లులో వ్రాయడము ఎందుకు ? అక్కరలేదని అంటున్నారు. రాజకీయాలుఉండవు అనిఅంటున్నారు. కాని, అవి లేకుండా ఎక్కడికిపోతాయి? రాధాకృష్ణన్‌గారు యూనివర్శిటీలో Vice-Chancellor గా ఉన్నప్పుడు మాత్రము రాజకీయాలులేవా ? వారు అట్లాగే వ్యవహరించారా ? రాజకీయాలకు తావు ఇవ్వము అని చెబుతూ, రాజకీయాలను అంటిపెట్టుకుని కూర్చుని వ్యవహరించడము పనికిరాదు. Discrimination కు తావులేకుండా వ్యవహరిస్తే పరవాలేదు. ఆ విధముగ చేయరని ధైర్యము, హామీ ఏమిఉన్నది. క్రమబద్ధముగ, నిష్పక్షపాతముగ వ్యవహరిస్తామని చెబితే దానిని clarify చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద యున్నది. అలాంటి బాధ్యతను నెత్తిమీద వేసుకోకుండా, 'మేము అంతా సరిగానే చూస్తాము, ఇది చేర్చకపోతేనేమి? అన్న మాటలకు విలువలేదనే నా నమ్మకము.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఇది అంతా general discussion గా కనబడుతున్నదేకాని, యీ క్లాజుకు సంబంధించిన చర్చగా కన్పించడములేదు. వారు ఎక్కడి విషయాలో తీసుకునివచ్చి మాట్లాడుతున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : క్లాజు విషయమే మాట్లాడుతున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : గౌ॥ సభ్యులు ఎక్కడివో కలెక్టర్ల వ్యవహారములు అన్నీ మాట్లాడుతున్నారు. ఈ విషయము సెలక్టు కమిటీ స్టేజిలో తుణ్ణంగా discuss చేయబడినది. ఆ సమయములో నేను point out చేశాను.Fundamental rightను గురించేయిందులో పెట్టాము.Articles 15-16లో Fundamental right ను గురించి clear గా ఉన్నది. చదువుతున్నాను.

"Art. 15: The State shall not discrimenate against any citizen on grounds only of religion, race, caste, sex, place of birth, or any of them". అందువల్ల నేను యీ సవరణకు ఒప్పుకోను.

శ్రీ జె. ఆనందరావు : నేను raise చేసిన points కు సమాధానము మంత్రిగారివద్దనుంచి రాలేదు.

మిస్టర్ స్పీకర్ : సమాధానము ఎట్లా వస్తుంది ? మంత్రిగారు ఒప్పుకోను అని అంటున్నారుగదా ?

Mr. Speaker: The question is :

"1. Add the words 'and creed and political opinion' in the title of clause 6.

2. Add the words 'political opinions' after the word 'sex' in line 6 of clause 6.

3. Add the words 'creed or political opinion' after the words 'race' in line 5 of clause 6.

4. Add the words 'political opinion' after the word 'caste' in line 6 of clause 6.

5. Add the words 'political thought' after the words 'place of birth' in line 6 of clause 6.

6. Add the words 'political opinion' after the words 'place of birth' in line 6 of clause 6."

The amendments were negatived.

Sri P. Sundarayya : I demand a division, Sir.

The House divided.

Ayes: 36 Noes: 69

The amendments were nagatived.

Sri P. Narsinga Rao: I beg to move:

"That clause 6 of the Osmania University Bill, 1958 be referred to the Andhra Pradesh Reginal Committee as it affects the regulation of admissions to the Educational Institutions in the Telangana region."

Mr. Speaker: Amendment moved.

శ్రీ పి. నరసింగరావు: ఇది University Colleges లో admissions కు సంబంధించిన క్లాజు క్రింద Sub-section (2) లో.

"The University may reserve seats in any University college or Constituent college for women or members of educationally backward classes, or allot seats on such regional basis of the University area as may be declared by the University."

అని ఉన్నది. Telangana Regional Committee కి సంబంధించిన Presidential order లోని Rule 4 ను అనుసరించి ఈ క్లాజును రీజినల్ కమిటీకి refer చేయవలసి ఉంటుంది. "All scheduled matters in so far as they relate to the Telangana region shall be within the purview of the regional committee to the extent and in the manner provided by this Order" అని ఆ ఆర్డరులో ఉన్నది. Rule 5 లో "Every Bill affecting the Telangana Region which is not a Money Bill be referred to the Telangana Regional Committee for consideration and report to the Assembly" అని అన్నారు.

First Schedule యొక్క item 4 లో Regulation of admissions to the Educational Institutions in the Telangana Region" అని ఉన్నది. ఈ Clause ద్వారా Telangana University area లోని institutions లో admissions ను regulate చేసే అధికారం ప్రభుత్వానికి యివ్వబడుతోంది. అది దీని క్రింద clear గా వస్తున్నది. కాబట్టి కనీసం ఈ క్లాజు నైనా Telengana Regional Committee కి refer చేసి, దాని అభిప్రాయం తీసుకొని, తదుపరి దీనిని accept చేయాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మొదట్లోనే ఈ objection రావాలిగాని, Select Committee కి పోయి వారి recommendations తో బిల్లు మనముందుకు

వచ్చిన తరువాత ఇప్పుడు objection raise చేయడానికి వీలు ఉన్నదా? ఇదివరకే objection raise చేస్తే over-rule అయి ఉంటుంది. శ్రీ నరసింగ రావుగారి అభిప్రాయమేమో తెలుపగోరుతాను.

శ్రీ పి నరసింగరావు: అధ్యక్షా, మొదట ఈ బిల్లు యొక్కడ ప్రవేశ పెట్టినప్పుడే ఈ objection raise చేయడం జరిగింది. మొత్తం బిల్లును refer చేయడం అవసరమా? కాదా? అనే చర్చకూడ వచ్చింది అప్పుడు Bill నంతా refer చేయనక్కరలేదు. Specific గా ఈ ఒక్క క్లాజునే Telangana Regional Committee కి refer చేస్తే చాలు, మిగతా క్లాజులను refer చేయవలసిన అవసరంలేదు అని అన్నారు.

మిస్టర్ స్పీకర్: అప్పుడు కూడ ఈ క్లాజు Bill లో ఉన్నది కదా?

శ్రీ పి నరసింగరావు: 'The whole Bill may be referred to the Regional Committee" అని అప్పుడు చెప్పడం జరిగింది కాని ఆ stage లో దానిని refer చేయలేదు. కాబట్టి ఇప్పుడు నేను ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాను. ఇది తప్పకుండా Scheduled matters క్రిందకు వస్తుంది. లేకపోతే Presidential order కు వ్యతిరేకంగా పోయినట్లు అవుతుంది. ఇక్కడ Vagueness కూడ లేదు. "Regulation of admissions to the educational institutions" అని clear గా ఉన్నది. కాబట్టి కనీసం admissions కు సంబంధించిన ఈ సెక్షనునైనా రీజియనల్ కమిటీకి refer చేయాలని మనవిచేస్తున్నాను.

Mr. Speaker: 'Every Bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the scheduled matters shall, upon introduction in the Assembly, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

అని ప్రెసిడెంట్ గారి ఆర్డర్ లో ఉన్నది.

Scheduled matters లోని నాల్గవ ఐటమ్ general గా ఉన్నది. క[illegible] అది పనికి వస్తుందో లేదో కూడ మీరే చెప్పండి.

శ్రీ పి. నరసింగరావు: "Regulation of admissions to the Ed[illegible]tional Institutions in the Telangana Region" అనేదే main matte[illegible] ఉన్నది. ఈ clause లో admissions కు సంబంధించినంతవరకు కొన్ని se[illegible] reserve చేయడానికి అధికారం ఇవ్వబడుతోంది ఏ విధంగా reserve చే[illegible] ఎట్లా చేయాలి? ఎట్లా చేస్తే బాగుంటుందనే విషయం Telengana Re[illegible]

Committee purviewలో ఉన్నది. కనుక మనం ఇప్పుడు Telangana Regional Committee కి refer చేయకుండా discuss చేయడానికి అవకాశంలేదు అని నేను అభిప్రాయపడుతున్నాను. ఇది main provision క్రిందనే ఉన్నది, separate గా లేదు. "Regulation of admissions to the Educational Institutions" అనేదేది Sechdule లో 4వ అంశం కాబట్టి ఈ particular క్లాజును Regional Committee కి పంపించవలసి ఉంటుదని అభిప్రాయపడుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఇది వరకు నేను దీనిని గురించి point of order raise చేయడం జరిగింది. అప్పట్లో తమరు యిచ్చినటువంటి ruling ను తమకు జ్ఞాపకం చేస్తున్నాను. మొత్తం బిల్లును వాయిదా వేయవలసిన అవసరం లేదు. ఆ clause చర్చకు వచ్చినప్పుడు ఆ రోజు దానిని గురించి ఆలోచించవచ్చు, మొత్తం బిల్లును గురించి మాట్లాడేటప్పుడు point of order arise కాదు అని ఆ రోజు తమరు తెలియజేశారు.

Mr. Speaker: I don't know.

శ్రీ బి. శ్రీరామమూర్తి: క్రిందటి మాటు నేనే raise చేశాను. Recordలో ఉంటుంది.

మిష్టర్ స్పీకర్ : దానిలో వ్రాసి ఉండాలి. నాకు చూపిస్తేనే కాని నేను ఒప్పుకోను

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఆ report నాదగ్గర లేదు,

మిష్టర్ స్పీకర్ : Record లో ఉంటుంది గదా ?

శ్రీ పి. సుందరయ్య : అ report యింకా print అయి రాలేదు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : Record లో ఉంటుంది, కొంచెం చూస్తే తెలుస్తుంది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : Clause refer చేయమనడం మాకు తెలియదు. Bill అంతా refer చేస్తే చేయవచ్చు.

శ్రీ బి. శ్రీరామమూర్తి : ఈ clause కు సంబంధించిన మేరకు refer చేయాలా ? మానాలా ? అన్న ప్రశ్నకాదు. ఈ clause యిక్కడ ఉంటు న్నప్పుడు......

మిష్టర్ స్పీకర్ : నేను ఆ విధంగా అన్నానో లేదో చెప్పండి.

శ్రీ బి. శ్రీరామమూర్తి: మీరు అన్నారా? లేదా? అనే దానినిగురించి వాదనలేదు. అవి కొంచెం చూస్తే తెలిసిపోతుంది. మిగతా విషయంగురించి నేను మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: Law ప్రకారంగా చెల్లుతుందో లేదో తెలుసుకోవలసి ఉంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు-జనరలు): ఈ అసెంబ్లీలో మీ అభిప్రాయమే చెల్లుతుంది.

మిస్టర్ స్పీకర్: ఇదివరకు ruling యిస్తే మళ్లా అవసరంలేదు. ఇదివరకు ruling యివ్వకపోతే ఇప్పుడు నేను final గా ruling యిస్తాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి: ఇందులో ఈ విషయం Main గా ఉద్దేశింపబడి ఉన్నదా, లేదా అని అంటున్నారు.

"Every Bill affecting the Telangana region which is not a Money Bill and contains mainly provisions dealing with any of the scneduled matters......"

అని దానిలోఉన్నది. ప్రస్తుతం ఈ బిల్లు ఏదో ఒక Scheduled matter ను ఉద్దేశించి చేయబడినటువంటిది కాదు. కాని ఈ clause లో Scheduled matter లో ఉన్నటువంటి ఒక అంశం main గా ఉద్దేశింపబడి ఉన్నది. అందుచేత Scheduled matter లో ఉన్నటువంటి అంశం main అంశం అయింది. మొత్తం బిల్లులో మాత్రం main గా దీనిని గురించేలేదు. కాని mainly అనే దానికి ఏ రకంగా అర్థం చెప్పాలి అనే దానినిగురించి అనేక భాష్యాలు వచ్చాయి. తమరుకూడ దీనిమీద భాష్యంచేశారు. అయితే Scheduled matters లో "Regulation of admissions to the Educational Institutions in the Telengana Region" అనేటటువంటి అంశం main గా involve అయి ఉన్నదని మాత్రం నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. అసలు ఈ clause ను 'out of order' అని తమరు rule out చేయవచ్చునని కూడ తమ దృష్టికి తీసుకువస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా! ఇదివరకు మీరు ఆ విధముగా చెప్పినట్లు నాకుకూడా జ్ఞాపకం ఉన్నది. Proceedings ఈ మధ్యనే print అయినాయిట. నాకు పంపించినారట. కాని ఆలస్యం అయిపోయింది అనుకోండి. నేను చూడలేకపోయాను. కాని, నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఒక క్లాజు విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఆ బిల్లునంతా refer చేయవలసిన అవసరం

లేదని మీరు అన్నారు. ఇటువంటి సవరణలను రీజనల్ కమిటీకి పంపించాలని ప్రతిపాదన లేకుండా ఉంటే రీజినల్ కమిటీ చేసిన తీర్మానాల ఆదేశాల ప్రకారమే యూనివర్శిటీలో admissions జరిపించాలనే సవరణలు వచ్చాయి. సవరణలమీద రీజినల్ కమిటీలో ఉన్న ముఖ్యులు, తెలంగాణా మంత్రులు అంతా కలసి ఒక రాజీమార్గాన తీర్మానాలుచేస్తే అంగీకరిస్తానని ముఖ్య మంత్రిగారు కూడా అన్నారు. ఆవిధంగా వారందరూ కలిసి యీ క్రింది సవరణను అంగీకరించారని నాకు తెలిసింది. ఈ సవరణను ప్రభుత్వం అంగీకరించి ప్రతిపాదించితే నరసింగరావుగారు కూడా అంగీకరించడానికి వీలుగా ఉంటుంది Regional Committee ని by-pass చేసినట్లు గాకుండా ఉంటుంది. వారంతా. అంగీకరించిన విషయము.

"Provided that nothing contained in such regulations shall contravene the directions of the Government on the recommendations of Andhra Pradesh Regional Committee issued in accordance with clause (ii) of Third Schedule of the Andhra Pradesh Regional Committee Order 1958." అని

తెలంగాణా మంత్రులు, సభ్యులు అంతా అంగీకరిస్తే నాకు అభ్యంతరం ఏమీ లేదని ముఖ్య మంత్రిగారుకూడా చెప్పారు. Admissions గురించి రీజినల్ కమిటీ recommend చేసిన దానిని ప్రభుత్వం అమలు జరపాలని ఆర్డరులో ఉందనుకోండి విద్యా విషయంలో దానికి వ్యతిరేకంగా చేయడానికి వీలులేదు. దాని ననుసరించే యూనివర్శిటీలుకూడా నడుచుకోవలసి వుంటుంది రీజినల్ కమిటీ ఎన్నాళ్లుంటే అన్నాళ్ళు యిది అమలులో ఉంటుంది, రీజినల్ కమిటీ అంగీకరించిన దానిని ప్రభుత్వం అంగీకరించింది. కాబట్టి దానిని ప్రతిపాదిస్తే controversy ఉండదు.

Sri. N. Sanjeeva Reddy : If that fits in here I have no objection.

శ్రీ పి. సుందరయ్య : వారందరూ కావాలంటే మనం వద్దు అనడం మంచిది కాదనుకుంటాను. ఆది ఏ clause లో fit-in అవుతుందో విద్యామంత్రి గారు చూచి చేయవలసి వుంటుంది. తెలంగాణా వారంతా కోరుతున్నప్పుడు admissions ఆ రకంగానే జరగాలని instruction ఇవ్వడంగాని, చెప్పడంగాని చేయడానికి మాకు ఆక్షేపణలేదు. అది మా principle.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : Clause 26, powers of the Academic Council విషయంలో శ్రీ రంగారెడ్డిగారు చెప్పారు, దానికి amendment కూడా ఇస్తున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: సుందరయ్యగారు చదివినదే సవరణ.

శ్రీ పి సుందరయ్య: ఆ సవరణ ఎక్కడ పెట్టాలి అనే సమస్యలేదు Regional committee కి పోవాలా, లేదా అన్నప్పుడు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: శ్రీ రంగారెడ్డిగారు నాకు కూడా చెప్పారు. 26 వ క్లాజు తరువాత చేరిస్తే సరిపోతుందని amendment కూడా ఇచ్చారు.

శ్రీ పి. సుందరయ్య: ఆ సంగతి సభకు ముందుగానే చెబితే చర్చ లేకుండా తేలికగా పోతుందిగదా!

శ్రీ ఎన్ సంజీవరెడ్డి: ఈవిషయం వచ్చినప్పుడు చెప్పుదామనుకున్నాము. అంతకంటే ఏమీలేదు. Notice is given already. It is with the Secretary.

శ్రీ పి. సుందరయ్య: సెక్రెటరిగారిదగ్గర ఉన్నట్లు సభ్యులకు తెలియదు గదా! మంత్రులకు తెలిసినప్పుడు వెంటనే చెబితే చర్చలేకుండా ఉండేది.

మిస్టర్ స్పీకర్: ఒక సవరణను నా దగ్గరకు ఎవరో ఇద్దరు సభ్యులు పంపించారు. Private members పంపిస్తే "too late" అని చెప్పాను. ప్రభుత్వం తరఫునవస్తే consider చేస్తానని చెప్పాను.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి: అన్ని పార్టీలు అంగీకరించాయి కాబట్టి ప్రభుత్వం కూడా అంగీకరించింది. ఇక మీరు accept చేయవచ్చును.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అధ్యక్షా, ఇందులో ఒక fundamental issue ఉన్నది. వారికి కొన్ని హక్కులు ఇచ్చారు. ఏ యే major issues కు Bills వస్తాయనే విషయము ఉన్నది. Regulation of admissions to the educational institutions in the Telangana Region అనేదానికి ప్రత్యేకంగా బిల్లు రావడం అనేది ఎప్పుడూ జరుగదు. ఇప్పుడు ప్రభుత్వం ఒప్పుకొన్నదాని merit గురించి నేను మాట్లాడడంలేదు. అవి acceptable గానే ఉన్నవి. అసలు ఇప్పుడు సమస్య వచ్చిందికనుక చెబుతున్నాను. Regional Committee కి ఇచ్చిన హక్కులు ఏమిటి? దానికి సంబంధించిన బిల్లులు వచ్చినప్పుడు compre-hensive గా ఆలోచిస్తామంటే ఎట్లా? ఇది ఒక్కటేకాదు; ఇంకా ఇతర బిల్లులు వస్తాయి. అప్పుడు ఇది apply అవుతుందా, కాదా? Primary and Secondary education విషయం ఉందనుకోండి. దానికి వేరే బిల్లు వస్తుందా? అప్పుడు కూడా మళ్ళా consider చేయాలనేది fundamental issue అవుతుంది. కాబట్టి మీరు దానిమీద రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. నేను ఇప్పుడు ప్రభుత్వం అంగీకరించిన దానినిగురించి మాట్లాడడంలేదు. అసలు issue ఏమంటే ప్రత్యే

కంగా బిల్లు ఏ పరిస్థితులలో వస్తుంది ? వేరేబిల్లులు వస్తాయా; వచ్చినప్పుడు ఇవి nullify అవుతాయా ? అనే అనుమానం వస్తుంది. కాబట్టి మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను రూలింగ్ ఇవ్వకపోవడం మీకు మంచిది. ప్రతి దానికి రూలింగులు ఇస్తే తరువాత అందరికి చిక్కులు వస్తాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను మీతో ఒప్పుకుంటాను. ఇప్పుడు రూలింగ్ ఇవ్వకపోయినా పరవాలేదు. కాని మాకు ఇబ్బంది వస్తుందనే అభిప్రాయంతో రూలింగ్ ఇవ్వకపోతే తరువాత చిక్కువస్తుంది.

మిస్టర్ స్పీకర్: బిల్లుకు 'రిఫరెన్సు' అని ఉన్నది. కాని, ఒక క్లాజుకు రిఫరెన్సు అనేదిలేదు.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, Point of order raise చేసినా, సవరణ చేసినా వారు press చేయడంలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరందరూ ఒప్పుకున్న ప్రకారం నడచుకుంటాము. దీనికి మళ్ళా రూలింగ్ ఎందుకు ? Ruling ఇవ్వాలంటే Bill ను refer చేయడ మనేది ఉంటుంది గాని, clause ను refer చేయడమనేది ఉండదు. ఇప్పుడు మీరంతా ఒప్పుకున్న సవరణ ఎక్కడ fit in అవుతుందో చూచి చెప్పండి.

Let them say it. I have no objection.

శ్రీ పి. నరసింగరావు : అందరూ ఏకాభిప్రాయంతో ప్రతిపాదిస్తున్న సవరణవల్ల నా ఉద్దేశం నెరవేరింది కనుక నేను ప్రతిపాదించిన సవరణను withdraw చేసుకుంటున్నాను.

(The amendment was, by leave of the House, withdrawn.)

Mr. Speaker: The question is :

"That Clause 6 do stand part of the Bill."

The motion was adopted.

Clause 6 was added to the Bill.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్) : "The Government may reserve seats subject to the recommendations of the Regional Committee" అని అంటే బాగుంటుందనుకొంటాను.

మిస్టర్ స్పీకర్ : అది అక్కరలేదు.

Clause 7

Sri S. V. K. Prasad: Sir, I move:

"Delete clause 7."

Mr. Speaker: Amendment moved.

*శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ : అధ్యక్షా, ప్రభుత్వంగాని, యూనివర్శిటీలు గాని సరైన hostels ను provide చేయకపోవడం జరుగుతోంది. కొన్ని కొన్ని చోట్ల విద్యాధికారులు కొంతమంది విద్యార్థులపై తమకు ఉన్న కోపతాపాలను తీర్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులందరికీ వసతి సౌకర్యాలు కలుగ జేయడంలేదు. ఏ ఇంటిలో ఉండాలి ; ఏ వీధిలో ఉండాలి; ఉండకూడదు; అనే నిర్ణయాలలో కూడా యీ క్లాజువల్ల చిక్కులు వస్తున్నాయి. విద్యార్థులను చిక్కులు పెట్టడానికి యీ క్లాజును ఉపయోగిస్తున్నారు. కాబట్టి ఈ క్లాజు ఉండటం మంచిదికాదు. ఇది లేకపోవడంవల్ల కలిగే నష్టం ఏమీలేదు. కాబట్టి యీ క్లాజును పూర్తిగా తీసివేయాలని నా అభిప్రాయం.

Sri S. B. P. Pattabhirama Rao: I am against it.

Mr. Speaker: The question is:
"Delete clause 7."

The amendment was negatived.

Sri P. Sundarayya: Sir, I demand a division.

The House then divided.

Ayes: 36 Noes: 65

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

Clause 8.

Sri Ch. Rajeswara Rao: Sir, I move:

"For the existing clause 8, substitute the following: "The Government shall have the right to cause an inspection to be made by a Committee of enquiry consisting of not less than three persons whenever it has got sufficient reasons to believe that the standards

of education and the standards of administration have seriously deteriorated."

Mr. Speaker: Amendment moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన క్లాజు. జనరల్ డిస్కషన్‌లో కొంతవరకు యీ విషయమై మనవి జేసియున్నాను. యూనివర్శిటీ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి అధికార పార్టీ సృష్టించుకున్న ద్వారాలలో యిది ఒకటి

Clause 8 reads thus : "The Government shall have the right to cause an inspection to be made by a committee of not less than two persons, of the University, its buildings laboratories libraries, museums, workshops and equipment, and of any college or institution, maintained by, or affiliated to, or recognised by, the University, and also of the teaching and other work connected or done by the University, and to cause an inquiry to be made in respect of any matter connected with the University. The Government shall, in every case, give notice to the University of their intention to cause such inspection or inquiry to be made, and the University shall be entitled to be presented thereat."

యూనివర్శిటీ వ్యవహారాలలో ప్రభుత్వంయొక్క జోక్యం ఏ రీతిగా ఉండాలి? ఏ మేరకు ఉండాలి? అనేది సెలక్టు కమిటీ స్థాయిలో ప్రభుత్వం వారికి మేము చాలా సార్లు చెప్పాము.

విద్యాప్రమాణాలు విపరీతంగా పడిపోతున్నప్పుడు, విద్యావ్యాప్తికి ఆటంకం కలుగుతున్నప్పుడు, అక్కడి పరిపాలనా వ్యవహారాలు చెడిపోతున్నప్పుడు ప్రభుత్వం జోక్యం కలిగించుకొనడానికి అవకాశం తప్పకుండా వుండాలి. అందుకొరకు మేమొక alternative clause ను ప్రతిపాదించడం కూడా జరిగింది. అయితే లేబొరేటరీ, లైబ్రరీలకు సంబంధించిన ప్రతి చిన్న విషయంలోను జోక్యం కలిగించుకొనడం అనవసరం. ఈ విషయాన్ని సెలెక్టు కమిటీ చర్చల సందర్భంలో మంత్రిగారికి చెప్పాము. దానికి సమాధానంగా మంత్రిగారు - 'ఫలానా యూనివర్శిటీలో యీ విధంగా వున్నది; వారు యీ విధంగా చేస్తున్నారు—' అనే విధంగా చెప్పారు. మేము యిది సాధారణంగా ప్రవేశబెట్టాము. అత్యవసర పరిస్థితులలోనే యీ క్లాజును వినియోగించుకొని యినస్పెక్టు చేస్తాం, సాధారణంగా దీనిని వుపయోగించము అని కూడా

మంత్రిగారు చెబుతూ వచ్చారు. కాని ఆ విధంగా మాటల్లో చెబితే సరిపోదు. అందువలన యీ క్లాజును తొలగించి, దాని స్థానే 'అత్యవసర పరిస్థితులలో తప్ప దీనిని ఉపయోగించము' అనే క్లాజు ఎందుకు పెట్టరు ? ఇప్పుడు ఉన్న క్లాజు ప్రకారం ప్రభుత్వం యూనివర్శిటీ వ్యవహారాలలో అతిగా కల్పించుకొనడానికి అవకాశం ఉంది. అది యూనివర్శిటీ అటానమీని దెబ్బతీస్తుంది. అందువలన యీ క్లాజును తొలగించి దీనిస్థానే దానిని పెట్టవలసిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను

"The Government shall have the right to cuase an inspection to be made by a Committee of enquiry consisting of not less than three persons whenever it has got sufficient reasons to believe that the standards of education and or the standards of administration have seriously deteriorated."

అని ఉన్నది.

ఇది వాస్తవంగా మంత్రిగారు తెలిపిన విషయం. అందువలన యీ క్లాజును ఆమోదించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

Sir, I beg to move the other amendment also standing in my name.

"In case of emergency and when the Government have sufficient reasons to believe that the working of the University had come to a stand-still, it shall have the right to appoint a Committee of not less than three persons to investigate into the affairs and causes which led to such situation."

ఇదికూడా alternative clause క్రింద పెట్టాను. దీనినికూడా అంగీకరించవలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker: Amendment moved.

శ్రీ బి. ఎల్లారెడ్డి : అధ్యక్షా, యూనివర్శిటీకి అటానమీ ఉండాలని నేడు మనం అనుకొంటున్నాం. మంత్రిగారు దానిని రోజూ జపిస్తూనే ఉంటారు అయితే చట్టంలో మాత్రం అడుగడుగునా ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొనేవిధంగా రూపొందించడం జరిగింది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొనకూడదని ఎవరూ అనరు. అయితే ఆ అత్యవసర పరిస్థితులు ఏమిటి ? అనేది మనం నిర్ణయించుకొనకపోతే రోజువారీ వ్యవహారాలలో కూడా ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొనే అవకాశం వుంటుంది

ప్రభుత్వమేదైనా ఒక అధికారమును తీసుకున్నప్పుడు దానిని ముందు నిర్వచించటం చాలా అవసరం. ఏ పరిస్థితులలో ఆ అధికారం ఉపయోగించడం జరుగుతుందో చెప్పడం సమంజసము. అయితే మామూలు పద్ధతులుకూడా విద్యామంత్రిగారు అనుసరించకపోవడం శోచనీయమైన విషయం. మంత్రిగారు చెబుతున్న విధంగానే అత్యవసరపరిస్థితులేమిటో యిందులో పొందుపరచడం చాలా అవసరం. అయితే యీ బిల్లులో ఆవిధంగా చెప్పడం జరగలేదు అందువలన యీ సవరణను ప్రవేశపెట్టడం జరిగింది. ఒకవేళ విద్యామంత్రిగారు యీ సవరణను అంగీకరించకపోయినప్పటికీ, మొత్తం సభవారంతా అంగీకరించవలెనని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : దీనిని గురించి యిదివరకు సెలెక్టు కమిటీ స్థాయిలో చర్చ జరిగింది. నేను ఇదివరకు మనవిచేశాను. ఇది అన్ని యూనివర్శిటీలలోను వుండవలసిన నిబంధన. ఇలాంటి కమిటీ వేయడానికి ప్రభుత్వానికేమీ ఆక్షేపణ లేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వచ్చిందిలగాయితు ప్రొవిజను వున్నప్పటికీ యిటువంటి కమిటీ వేయడం జరగలేదు. మద్రాసు విశ్వవిద్యాలయంలో కూడా ఈవిధంగానే ఉన్నది. నిన్నగాక మొన్న కేరళ విశ్వవిద్యాలయంలో కూడా వారు సరిగా ఇదే ప్రొవిజను పెట్టారు. మనమయితే సెలెక్టు కమిటీ స్థాయిలో అంతా ఆలోచించుకుని- "not less than two people" అని add చేశాము. కాని, వారు అక్కడ ఒక person యొక్క opinion యే final గా bind అయేటట్లు వారు ఏర్పాటు చేసుకున్నారు. అందుచేత ఏవైనా ప్రమాదమైన పరిస్థితులు వచ్చినప్పుడు ఉపయోగించడానికి ఆయుర్వేదములో చింతామణి లాంటిదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker : If the Bill is passed and when seats are actually reserved, Government may consult the Regional Committee. Probably, it will consult.

Natural గా Regional Committee ఉన్నది గనుక reservation ఎట్లా చేశారు; ఏమిచేస్తే బాగుంటుందని Government ను consult చేయవచ్చు తప్పేమీలేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : సర్వము తెలిసిన తమరు మరో విధంగా చెప్పరని మా అభిప్రాయం.

Mr. Speaker : The question is :

"For the existing clause 8, substitute the following:

'The Government shall have the right to cause an inspection to be made by a Committee of enquiry consisting of not less than three persons whenever it has got sufficient reasons to believe that the standards of education and or the standards of administration have seriously deteriorated.' "

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu demanded a poll and the house divided.

Ayes: 32 Noes: 72

The amendment was negatived.

Mr. Speaker: The Question is:

"For the existing clause 8, substitute the following:-

'In case of emergency and when the Government have sufficient reasons to believe that the working of the University had come to a standstill, it shall have the right to appoint a committee of not less than three persons to investigate into the affairs and causes which led to such situation."

The amendment was negatived.

Sri Ch. Rajeswara Rao demanded a poll and the House divided.

Ayes: 32 Noes: 71

The amendment was negatived.

Sri P. Narsinga Rao: Sir, I beg to move:

"In sub-clause (1) of clause 8, delete the words 'and also of the teaching and other work conducted or done by the University, and cause an enquiry to be made in respect of any matter connected with the University,' occurring in lines 6 to 9."

Mr. Speaker: Amendment moved.

శ్రీ పి. నరసింగరావు: లేబరేటరీలు, భవనాలు మొదలైనవాటిని గురించి departmental experts ఉంటారుగనుక inspect చేస్తారంటే ఏదో కొంత అర్థం చేసుకోగలం. Teaching లో వారే experts కదా? వారిమీద ఇంకా ఏమి inspection చేయవలసిఉన్నది? University లోని different

bodies—faculties, Syndicate, Academic Council— దాని వ్యవహారాలను సవరించడానికి అవకాశం ఉంటుంది గనుక ఈ wording ను delete చెయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు ఏమంటారు ?

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : బెనారస్‌లో వచ్చిన trouble అంతా అక్కడేనండి.

Mr. Speaker: The question is:

"In sub-clause (1) of clause 8, delete the words and also of the teaching and other work conducted or done by the University, and cause an enquiry to be made in respect of any matter connected with the University,' occurring in lines 6 to 9."

The amendment was negatived.

Sri P. Narsinga Rao demanded a poll and the House divided.

Ayes: 32 Noes: 71

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That clause 8 do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 was added to the Bill.

Clause 9

Mr. Speaker: Amendments Nos. 26 and 27 are not necessary.

Sri B. Sriramamurthy: Sir, I beg to move:

"Add the following, as sub-clause (vi) of clause 9:

'Treasurer'."

Mr. Speaker: Amendment moved.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఈ విషయాన్ని చూడటానికి Finance Committee ఉన్నది. ఒక వ్యక్తి చేతుల్లో పెట్టేదానికంటె ఒక group of people ను ఉంచడం మంచిది.

Mr. Speaker: The question is:

"Add the following, as sub-clause (vi) of clause 9, 'Treasurer'."

The amendment was negatived.

Sri B. Sreeramamurthy demanded a poll and the House divided.

Ayes: 33 Noes: 75

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That clause 9 do stand part of the Bill."

The motion was adopted.

Clause 9 was added to the Bill.

Clause 10.

Sri Ch. Rajeswara Rao: Sir, I beg to move:

"For the existing sub-clause (1) of clause 10, substitute the following:

'The Chancellor shall be a distinguished Educationalist and he shall be elected for a period of ten years at a joint meeting of the Senate and the members of the Board of Faculties held for this purpose."

Mr. Speaker: Amendment moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు Chancellor గా ఉండాలని బిల్లులో ఉంది. దానికి మేము ఈ సవరణను ఇచ్చాము. యూనివర్శిటీకి ఉండే ముఖ్యమైనపదవులకు ఎన్నిక ఉండాలని ప్రతిపక్షం మొదటినుంచీ చెబుతున్నది. అధికారపక్షం చూపిస్తున్న ధోరణివల్ల ప్రతి చిన్న విషయంలోను మా అభిప్రాయాలు ఖచ్చితంగా తెలుపవలసిన పరిస్థితి ఏర్పడింది. గవర్నరు గారిని ex-officio Chancellor గా పెట్టుకోవడంకంటే University Senate వారు 10 సంవత్సరాలకు ఒకసారి ఛాన్సలర్ ను ఎన్నుకొంటే, అది ప్రజాస్వామికంగా ఉంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : విద్యావేత్తలను మన్నించాలనేది ప్రధానమైన విషయం. విద్యావేత్త అక్కరలేదనుకుంటే మేము చేయగలిగిం దేమీ

లేదు విద్యావేత్తగా ఉండి 10 సంవత్సరాల పాటు Chancellor గా ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో పెట్టాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి: అసలు, గవర్నర్ Chancellor గా ఉండాలా? గవర్నర్ రాజ్యాంగం ప్రకారం రిపబ్లిక్ ప్రెసిడెంటుచే నియమించబడ్డారు. ఒక specific function కోసం, రాజ్యాంగం ప్రకారం "Executive power of the State shall be vested in the Governor". Executive అధికారమే కాకుండా యింకా ఏదైనా power వారికి ఇవ్వాలని ఉంటే; రాజ్యాంగం లోని 160 వ ఆర్టికల్ ప్రకారంగా "The President may make such provision as he thinks fit for the discharge of the functions as a Governor of a State in any contingency not provided for in this Chapter. వారికి ఇంకేమైనా functions ఇవ్వదలిస్తే President గారు అట్టి నిబంధనలు తయారుచేయాలని Clause లో ఉంది. అందుచేత నేను మనవిచేసేది ఏమిటంటే, రాజ్యాంగం ప్రకారంగా ఏ పనికోసం నియామకం చేయబడ్డారో, ఏ రాష్ట్రం యొక్క Executive Head ఉంటున్నారో ఆ పనికే వారి హోదా పరిమితం కావాలి; లేదా ఇంకొక పదవిని వారు adorn చేయవలసి ఉంటే అందుకు ప్రత్యేకంగా ప్రెసిడెంటుగారు నిబంధనలు జారీ చేయాలి.

మిస్టర్ స్పీకర్ : రాష్ట్రాధిపతిగా University లో కూడా Executive Head గా సంచరించవలసిన పరిస్థితిలో ఉంటున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి: Chapter IX లో "Any Statute passed by the Senate shall be submitted to the Chancellor who may give or withhold his assent to and refer it back to the Senate for reconsider ation. అందుచేత అటువంటి abnormal powers ఇవ్వడంవల్ల executive మీద కూడా over-riding అధికారాలు ఆయనకు ఇస్తున్నారు.

ఈ విధంగా ఆయనకు అధికమైన Powers యివ్వడం జరుగుతోంది రాష్ట్ర ప్రభుత్వ అధినేతగా ఆయనను నియమించారు. ప్రభుత్వ అధినేతగా ఉన్నవారిని యిక్కడ యూనివర్శిటీలో కూడ అధినేతగా నియమించడం సమంజసంగాదని, Executive Head గా వారిని ఉంచడం సరికాదని మనవి చేస్తున్నాను. అందుచేత ఛాన్సలర్ ఉండడం తప్పనిసరి అయితే, గవర్నరుగారినే నియమించ దలచుకుంటే ఆయనకు అన్ని అధికారాలు యివ్వడం మంచిది కాదని మనవిచేస్తూ వెంకటేశ్వర్లుగారి సవరణను బలపరస్తున్నాను

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: గవర్నరుగారు ఉంటేనే సమంజసంగా ఉంటుందని నా అభిప్రాయం. గవర్నరు ఏదో చేస్తారని అనుకోవడం

పొరపాటు. ఆయన అధ్యక్షు హోదాలో ఉన్నప్పుడు ఆ కార్యక్రమాన్ని చూస్తారు. తమరు అధ్యక్షు హోదాలో ఇక్కడ ఉన్నప్పుడు వేరుగాఉండి, బయటకు Private Capacity లో వెళ్లినప్పుడు యింకోలాగ ఎలాగ ఉంటున్నారో ఆ విధంగానే ఉంటారు గవర్నరుగారు కూడ ! ఛాన్సలర్‌గా ఆయన ఉన్నప్పటికి, ఎక్కువగా వైస్ ఛాన్సలర్, సిండికేటు ఆయనను గైడు చేస్తూంటాయి. అందుచేత మరోలా భావించనవసరంలేదు. దానిని accept చేయమని కోరుతున్నాను.

Mr. Speaker: The question is:

"For the existing sub-clause (1) of clause 10, substitute the following:

'The Chancellor shall be a distinguished Educationalist and he shall be elected for a period of ten years at a joint meeting of the Senate and the members of the Board of Faculties held for this purpose'."

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu demanded a poll and the House divided.

Ayes: 32 Noes: 76

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu: Sir, I beg to move:

For the existing clause 10, substitute the following:

"The Chancellor shall be elected for a period of ten years by the Senate and he shall preside at the Convocation and other ceremonial functions."

Mr. Speaker: Amendment moved.

(Pause)

Mr. Speaker: The question is:

"For the existing clause 10, substitute the following:

'The Chancellor shall be elected for a period of ten years by the Senate and he shall preside at the Convocation and other ceremonial functions'."

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu demanded a poll and the House divided.

Ayes: 33 Noes: 76

The Amendment was negatived.

Sri S. V. K. Prasad: Sir, I beg to move:

"In sub-clause (1) of clause 10, delete the words 'President of the Senate and shall, will present, preside at meetings of the Senate'."

Mr. Speaker: Amendment moved.

శ్రీ యస్. వి. కె. ప్రసాద్ : అధ్యక్షా, ఛాన్సలరుగారు ప్రతి సెనేటు, సిండికేటు సమావేశాలకు అధ్యక్షత వహించడం మంచిదికాదు, వారికి వీలు కూడా ఉండకపోవచ్చును. ఛాన్సలర్ గాని, వైస్ ఛాన్సలర్ గాని ప్రతిసారి, ప్రతిసమావేశానికి అధ్యక్షత వహించాలని బిల్లులో ఉంది. ఛాన్సలరుగారు సాధారణంగా రాకపోవడం జరుగుతుంది, అప్పుడు ప్రోఛాన్సలరేవచ్చి అధ్యక్షత వహించడం జరుగుతుంది. వీరియొక్క అధికారాలను ఏదో రూపంలో ఉపయోగించడానికి అవకాశం ఏర్పడుతోంది. ప్రశాంతంగా సెనేటు, సిండికేటుయొక్క deleberations జరుపుకోడానికి వీలు లేకుండా జరగడానికి అవకాశం ఏర్పడుతుంది కాబట్టి, వైస్ ఛాన్సలరే అధ్యక్షత వహించాలనికోరుతూ, దీనిని డిలిట్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : అలా జరగడానికి వీలులేదు. అది సామాన్యమైన yard stick; ప్రతిచోట ఉండేదే! ఛాన్సలర్, ప్రోఛాన్సలర్ వచ్చి అంతమంది విద్యావేత్తలను త్రిప్పివేస్తారు అనుకోవడం పొరపాటు.

Mr. Speaker: The question is:

"In sub-clause (1) of clause 10, delete the words 'President of the Senate and shall, will present, preside at meetings of the Senate'."

The amendment was negatived.

Sri S. V. K. Prasad demanded a poll and the House divided.

Ayes: 35 Noes: 76

The amendment was negatived.

ఒక గౌరవ సభ్యుడు : బసవ మానయ్యగారు వారి స్థానంలో లేరండి.

మిస్టర్ స్పీకర్ : పోనీయండి మీరు కూర్చోండి. (నవ్వు)

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : టైము అయిపోయిందండి

మిస్టర్ స్పీకర్ : Advisory Committee లో ఎంతసేపైన కూర్చోవడానికి పెర్మిషన్ తీసుకొన్నాను. ఆకలిగా వున్నవాళ్ళు వెళ్ళిపోవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఓటింగు ఉందికదా!

మిస్టర్ స్పీకర్ : అయితే కూర్చోండి. ౩౩ లమెంకుమెంటును Move చేస్తున్నారా ?

శ్రీ యస్. వి కె. ప్రసాద్ : Move చేయడం లేదండి.

Mr. Speaker: Thank you.

The question is:

"That clause 10 do stand part of the Bill."

The motion was adopted.

Sri P. Sundarayya demanded a poll and the House divided.

Ayes: 76 Noes: 35

The motion was adopted.

Clause 10 was added to the Bill.

Clause 11

Mr. Speaker: Amendment No. 34 is not necessary.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

"For sub-clause (1) of clause 11, substitute the following:

'The Minister for Education shall be the Pro-Chancellor'."

Mr. Speaker: Amendment moved.

Sri S.B.P. Pattabhirama Rao : Sir, I oppose it.

Mr. Speaker: As Education Minister, he is against the suggestion.

The question is;

"For sub-clause (1) of clause 11, substitute the following:

'The Minister for Education shall be the Pro-Chancellor'."

The amendment was negatived.

Mr. Speaker: The question is:

"That clause 11 do stand part of the Bill."

The motion was adopted.

Clause 11 was added to the Bill.

Clause 12.

Sri Vavilala Gopalakrishnayya: Mr. Speaker, Sir, I beg to move:

"For sub-clause (1) of clause 12, substitute the following: 'The Vice-Chancellor shall be elected by the Senate'."

Mr. Speaker: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వైస్ ఛాన్సలర్ నియామకం న్యూర్పు తీసుకురావటానికి మనము ప్రయత్నిస్తున్నాము. మొట్ట మొదట ఈ వైస్-ఛాన్సలర్‌ను నియమించినపుడు తప్పకుండా ఎన్నికలు తీసుకువస్తామని ఆ రోజు చెప్పారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో వున్న పద్ధతినే ఇక్కడ కూడ అమలు జరుపలేమని చెప్పారు. కాని తరువాత వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పాట్రన్ నుండి ఢిల్లి పాట్రన్‌కు వెళ్ళింది. ఢిల్లీ యూనివర్శిటీకి ఎఫిలియేటెడ్ కాలేజీలు ఎక్కువ లేవు. దానికి అప్పుడు శ్రీ మారిస్ గ్వయర్‌గారిని వైస్ ఛాన్సలర్‌గా వేయటం జరిగింది. బైటనుండి వచ్చిన పెద్దలంతా తమ చేతి క్రిందవుంటే బాగుంటుందని ప్రభుత్వం భావించి ఛీఫ్ జస్టిస్‌గావున్న గ్వైర్‌ను వైస్ ఛాన్సలర్‌గా వేయటం జరిగింది కాని ఆ పద్ధతి హర్షించేదికాదు. అక్కడ తప్పితే యింక ఎక్కడా ఆ పద్ధతిలేదు. మిగిలినచోట్ల అనేక విధాలుగా వైస్ ఛాన్సలర్ నియామకం జరుగుతోంది. వైస్ ఛాన్సలర్‌ను సరాసరి ఎన్నుకోవటం ఒక పద్ధతి. సిండికేట్ సూచిస్తే, ఆ సూచనను అంగీకరించటం మరో పద్ధతి. లేదా పానల్‌నుండి elect చేసుకోవటం యింకొక పద్ధతి. కాని ఈనాడు వాటన్నింటిని వదిలి ఢిల్లీ pattern ను తీసుకురావటం జరుగుతోంది. ప్రభుత్వం ఈ బిల్లు పబ్లిష్ చేయక పూర్వం ప్రజాభిప్రాయాన్ని కోరుతూ ఒక చిత్తు చట్టాన్ని ప్రచురించి వాటిని అన్ని విశ్వవిద్యాలయాలకు పంపించారు. దానికి తాము ఆర్థిక భారంతోవున్నామని సెనేటు సమావేశ పరిస్తే, వ్యయం

అవుతుందని వారు సమాధానం ఇవ్వగా దానికయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పటం జరిగింది. అప్పుడే మూడు విశ్వవిద్యాలయాలలో సెనేటు మీటింగులు పెట్టారు. తరువాత ఆ మూడు యూనివర్సిటీలు తమ అభిప్రాయాలను పంపించాయి.

మిస్టర్ స్పీకర్ : ఇక చాలు, ఇవన్నీ నిన్న చెప్పారుగా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నిన్న జనరల్‌గా మాట్లాడాను. కొన్ని విషయాలను జనరల్ డిబేటులో చెప్పకూడదని, ప్రత్యేకంగా ఈరోజు ఈ సందర్భంలోనే చెప్పాలని నిర్ణయించుకొని ఇప్పుడు మాట్లాడుతున్నాను.

వైస్ ఛాన్సలర్ నియామకం Election కాదు nomination కాదు అన్నారు. ఇది నిజమే ? ఇది ఎటూ కాకుండావుంది. అది ఏ పద్ధతో తెలియకుండావుంది. Election వుందనుకుంటే అది ఎక్కడవుంది ? ముగ్గురిని nominate చేయాలి. ఇద్దరిని సిండికేట్ nominate చేస్తే ఛాన్సలర్ ఒకరిని nominate చేస్తారు. వారిలో ఎవరినో ఒకరిని వేస్తారు. ఎవరిని వేయాలో అంతకుముందే నిర్ణయించుకుంటారు. ఎవరిని, వేయదలచుకుంటారో చెప్పండి, ఆ మాదిరిగా వేయడానికి తయారౌతాము అనే స్థితిలో దీనిని తీసుకరావడానికి అవకాశముంది. తమకు కావలసినవారి పేర్లు సూచించేటంతవరకు కూడా ఎన్నిసార్లు కావలసివస్తే అన్నిసార్లు తిరిగి పంపించడానికి గవర్నర్‌కు అధికారముంది. అందువల్ల ఎలెక్షన్ అనేది ఎక్కడాలేదు. ఇది nomination రూపములోనే జరుపబడుతుంది.

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు : అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయము. ఢిల్లీ యూనివర్సిటీని అనుసరించి చేస్తున్నాము అని అంటున్నారు. అక్కడి పరిస్థితులు వేరు, మన పరిస్థితులు వేరు ఇక్కడ ఆంధ్ర యూనివర్సిటీ Act ఒకటి వుంది. 1925 లో ఆ Act pass అయింది. 1926 నుంచి ఆ Act అమలులోనికి వచ్చింది. ఇక్కడి పరిస్థితులను బట్టి ఆంధ్ర యూనివర్సిటీని example గా తీసుకొనవలసి యున్నది. ఆంధ్ర యూనివర్సిటీలోని ఎలెక్షన్ పద్ధతిలో ఏవైనా చీకాకులు వచ్చినట్లయితే తప్పకుండా మార్పు చేయవలసినదే. అటువంటి చీకాకులు లేకుండా మొట్టమొదటినుంచి ఆంధ్ర యూనివర్సిటీ జయప్రదంగా పురోగమిస్తున్నదే కాని తిరోగమించలేదు. అటువంటి సందర్భంలో ఎలెక్షన్ పద్ధతి తీసివేసి nomination పద్ధతి పెట్టడము సబబుగాలేదు. తర్వాత యీ nomination పద్ధతిలో కూడా సెనేట్‌కు కాని సిండికేట్‌కు కాని ఆధిపత్యములేదు. ఇద్దరి పేర్లను వారు propose చేయడము,

3-వ పేరు గవర్నరుగారు propose చేయడము జరుగుతుంది. ఆ ముగ్గురిలోను ఒకరు గవర్నరుగారికి అంగీకృతమైతే సరే, లేకపోతే మళ్ళీ తిరుగగొట్టడము జరుగుతుంది ఇది నియంతృత్వానికి దారితీస్తుందే కాని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా లేదు పోనీ ఆంధ్ర యూనివర్శిటీకి మీరు refer చేశారా? ఆ సెనేట్ పంపిన తీర్మానాన్ని మీరు గౌరవించారా అంటే అది కూడా లేదు. కాబట్టి ప్రజాభిప్రాయానికి విరుద్ధమైనటువంటియు, విద్యా వేత్తలతో కూడు కున్న సెనేట్‌కు కాని, విద్యా ప్రముఖులకు కాని అంగీకారము లేనటువంటి యీ నియంతృత్వ పద్ధతి పెట్టితే దానిని ఎంతమాత్రము అంగీకరించడానికి వీలులేదు. కాబట్టి ఎలెక్షన్ పద్ధతి పెట్టమని మనవిచేస్తూ విరమిస్తున్నాను,

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మా amendments కూడా దీనికి సంబంధించినవి కనుక మేము move చేసిన తర్వాత అన్నిటిని కలిపి చర్చ చేయవచ్చును.

Mr Speaker : No, I shall first finish off the principle of election.

* శ్రీ బి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ఇందులో ఎన్నిక ముఖ్యమైనది. అది వుండాలా లేదా అనేదే సమస్య. ఎన్నికలు జరిపితే కొన్ని అనర్థాలు వున్న వన్నారు. నిజమే. నేను అంగీకరించడానికి సిద్ధంగా వున్నాను. ఉదాహరణకు గ్రామపంచాయతీ ఎన్నికలు తీసుకుందాము. వీటివల్ల ప్రతి గ్రామములోను గ్రూపులు, ముఠాలు, వీధుల పార్టీలు, పేటల పార్టీలు తయారైనవి. లాఠీ చీలు, తగాయిదాలు వచ్చాయి. అందుచేత పంచాయితీ ఎన్నికలు ఆపివేయ డము మంచిదా అని అడుగుచున్నాను. శాసనసభ్యులము మనము కొన్ని పార్టీ లకు ప్రాతినిధ్యము వహిస్తున్నాము.

ఎన్నికరంగములో దిగినపుడు ప్రజలేమి అనుకుంటున్నారు? మీరూమీరూ తగవులాడితే యేమేమి జౌతాయో మాకే తెలియదంటున్నారు. అందుచేత ఇట్టి ఎన్నికలను రద్దుచేస్తారా అని అడుగుచున్నాను. మనది Democratic Sovereign Republic of India. ఇది మన ఆదర్శము. అందుచేత democratic pattern ను మనము నిలబెట్టితీరాలి. ఎన్ని పొరపాటులు జరిగినా అందులో నుంచే పనిచేయాలి. ఈ Pattern ను మన ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాము గనుక ఆ frame work ను పాడుచేయడానికి ఎవరికి హక్కు లేదు. అధికారము లేదు. చేసినట్లయితే Constitution ను వ్యతిరేకించినట్లౌతుంది. ఇంతేకాదు. ఇందులో ఆలోచించవలసిన విషయము ఇంకొకటి కూడా వుంది. ఢిల్లీలో

వున్నటువంటి ఆదర్శాన్ని model గా మనకు చూపించారు. మనలో ఆత్మ విశ్వాసము పోతే తప్ప పై వాండ్లకోసము ఎదురుచూడడం అవసరంలేదు. ఇంకొకరి model ను మనమెందు కనుసరించాలి? అసలు oppsition కానివ్వండి, ప్రభుత్వం కానివ్వండి ఇద్దరుకూడా కొన్ని models చూపడము జరిగింది. ఢిల్లీ pattern మంత్రిగారు నట్లయితే మేము ఇంకొక pattern చూపించడము జరిగింది. వారు ఉదాహరణకు రష్యాలో ఏదోవున్నదని చెప్పుచున్నారు. నిజానిజాలతో మనకు సంబంధము లేదు. కాని ఒక్క విషయము మాత్రము నాకు కన్పిస్తున్నది. అక్కడది నిజంగా జరిగితే అది బాగులేదని వారు గ్రహించినప్పటికి దానిని model క్రింద తీసికుంటారో ఏమోనని నేను అనుమాన పడడము తటస్థిస్తుంది. ఇందులో ఒక విషయంకూడా ఆలోచనచేయాలి ఇది అంతర్వాణి అని వారు చెప్పారు అంతర్వాణి ఒత్తిడి అని చెప్పినపుడు దానిని గురించి మాట్లాడ డానికి అవకాశము లేదు. అంతర్వాణి కొంతమందిలో పనిచేసేటట్లయితే మంచిది. కొందరిలో పనిచేయకపోతే మంచిది. అంతర్వాణి అని చెప్పినా అందులో ఒక అనుమానము వస్తుంది బిల్లు ఢిల్లీ పాట్రన్ మీద ఆధారపడింది. ఉపన్యాసము మంత్రిగారి అంతర్వాణిపైన ఆధారపడింది. అంతర్వాణి అధికారాన్ని తీసుకున్నట్లయితే మన యొక్క అవసరం ఇక్కడ ఏమిలేదు. అంతర్వాణి వ్యక్తిగతమైనది, private పోలోచాలోనిది. Collective life లో అంత ర్వాణికి స్థానములేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: ఇది చర్విత చరణం. శ్రీ రాధా కృష్ణగారు సర్వవిధాలా గొప్ప విద్యావేత్తగా అనేక విశ్వ విద్యాలయాల అధికారిగా అనుభవం గడించినవారు. వారి అనుభవములను పురస్కరించుకొని ఒక విధానాన్ని సూచించారు. వారు ఛాన్సలర్ గావున్న విశ్వ విద్యాలయం చక్కగా నడుస్తున్నది. దానిని ఆదర్శముగా తీసికొని మన బిల్లులను కూడా రూపొందించాము. దానిని శంకించనక్కరలేదు

Mr. Speaker: The question is:

"For sub-clause(1) of clause 12, substitute the following: 'The Vice-Chancellor shall be elected by the Senate."

The amendment was negatived.

Sri Vavilala Gopalakrishnayya: I demand a division, Sir.

The House then divided

Ayes: 31 Noes: 60

The amendment was negatived.

శ్రీ కె. సుబ్బారావు: Election by the Senate అనేది ఓడిపోయినతర్వాత మరల ౫ సంవత్సరములు ౩ సంవత్సరములు ఎందుకు వస్తుంది? ఎవరు elect చేసేవాండ్లు?

మిస్టర్ స్పీకర్: నిజమేకాబట్టి ౩ సంవత్సరాలు లేదు. ౫ సంవత్సరాలు లేదు. గోపాలకృష్ణయ్యగారు గెలిచామనుకున్నారు. కాని వారిని సుబ్బారావుగారు ఓడించారు.

వావిలాల గోపాలకృష్ణయ్య: వారు ఓడించనూలేదు. నేను గెలువనూలేదు.

శ్రీ పి. సుందరయ్య: సుబ్బారావుగారు ఓడించలేదండి. నరసింగరావుగారు, రాజమల్లుగారు సవరణలు యిచ్చారు. వాటిలో "Vice-Chancellor shall be whole time officer of the University and shall be elected by the Senate" అనేది వీగిపోయింది. "He shall hold office for a period of 5 years and shall be eligible for re-election" అనేది రెండవ సవరణ. దానిని చర్చించవలసి ఉంది.

Sri P. Narasinga Rao: I move:

"For the existing clause 12, substitute the following:

'The Vice-Chancellor shall be a whole-time Officer of the University and shall be elected by the Senate.

(2) He shall hold office for a period of five years and shall be eligible for re-election.

(3) The Vice-Chancellor shall be the Academic Head and the Principal Executive Officer of the University and shall exercise general control over its affairs'."

Mr. Speaker: Amendment moved.

We shall put the second part of the amendment to vote. The first part is redundant.

The question is:

"For the existing clause 12, substitute the following:

'(2) He shall hold office for a period of five years and shall be eligible for re-election'."

('Ayes' from Opposittion Benches and 'Noes' from Treasury Benches).

Mr. Speaker: The 'Noes' .....

శ్రీ పి, సుందరయ్య : ఇది తమరు declare చేశారుకదా !

Sri S. B. P. Pattabhirama Rao: This is not the appropriate place for this amendment, Sir.

Sri P. Sundarayya: That has got nothing to do with this. It has been put to vote and was negatived.

Sri S. B. P. Pattabhirama Rao: No, no...

Sri P. Sundarayya: If they are sleeping, I am not responsible for it. If they do not understand their own Bill and if they are sleeping, how am I responsible ?

Sri S.B.P. Pattabhirama Rao: No, no. That is not the point. This amendment should not be moved now.

Sri P. Sundarayya: He should have raised this objection earlier.

Mr. Speaker : I should be fair to all parties. I think this amendment must come later.

"He shall be elected by the Senate and shall hold office for a period of five years." అనే సందర్భంలో రావాలి కాని అది లేకుండా "He shall hold office for a period of three years" అని separate గా రాకూడదు. Therefore I with draw my own position. As we have found out this technical error immediately. I am not putting this to vote now.

శ్రీ పి. సుందరయ్య : ఇది technical error కాదు. మేము "Yes" అంటే, వారు "No" అనే దానికి తయారైనారు. మేము ఒకదానికి "Yes' అన్నాం. వారు పనిబంధన పెట్టారో మరిచిపోయి "no" అన్నారు. That is the reality.

Mr. Speaker: They have kept too much confidence in the Speaker and the Speaker has misled them.

Sri K. Brahmananda Reddy: The Speaker is not wrong. The Speaker has not said 'Ayes have it' or 'Noes have it'. The Speaker has not given a ruling.....

Sri P. Sundarayya: The Speaker has given a ruling.

Mr. Speaker: Whatever it is ......

Sri S. B. P. Pattabhirama Rao: Please see the amendment. They have broken it into three pieces. In the first part it was stated that the Vice-Chancellor shall be elected; in the second clause it had been stated that he shall hold office for five years under the circumstances of election......

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, Agenda లో వున్న 40 వ సవరణలో మూడు భాగాలు వున్నాయి. మొదటి భాగానికి ఇదివరకే voting అయిపోయింది. కాబట్టి redundant అని rule out చేసారు. రెండవ భాగం relevant అని vote కు పెట్టారు. మేము "Yes" అన్నాం. కాంగ్రెసు పార్టీ మేము, "Yes" అన్నదానికి ',No" అనడమే పనిగా పెట్టుకున్నారు. కాబట్టి వారు "No', అన్నారు. మేము వారు ఎంత మెళుకువుగా వున్నారో చూద్దామని సవరణకే "Yes" అన్నాం. వారు దానిని గుర్తించకుండా "No" అన్నారు. అది record అయపోయింది. That is the real fact.

మిస్టర్ స్పీకర్: Senate election ఎన్నికల్లని అడిగాను. అట్టి సవరణ ఉన్నదిగనుక ఇలా అడగడంలో కూడా నేను mistake చేయలేను. అయితే శ్రీ గోపాలకృష్ణయ్యగారి సవరణను దృష్టిలో పెట్టుకొని ఈ amendment సభవారి ఎదుట పెట్టబడింది. ఈ సవరణను తరువాత చర్చించుకోవచ్చు. Now let us go to amendment at No. 39.

Sri Pillalamarri Venkateswarlu: I move:

"For the existing clause 12, substitute the following:

'The Vice-Chancellor shall be the academic head and the principal elective officer of the University and shall exercise general control over its affairs and he shall be the whole-time officer of the University;

(b) The Vice-Chancellor shall be appointed by the Chancellor from a panel of three names selected by the Senate at a Special meeting held for this purpose."

Mr. *Speaker*: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా. ఈ బిల్లులో యిది చాలా ముఖ్యమైన Clauseఅని మా అభిప్రాయం, వారి అభిప్రాయం కూడా. ఈ సమస్య చర్చలోవున్న విషయమే. అయితే నిన్న మేము చెప్పిన వాదనలకు మంత్రిగారు చేసిన వ్యాఖ్యానాలను విని పొరపాటున వోటు చేసివుంటారు.

నేను మళ్లా తిరిగి వాటికి సమాధానం చెబితే సరిగ్గా vote చేసి యూనివర్శిటీలను కాపాడగలుగతామనే ఆశతో చెబుతున్నాను. అయితే ఈ సందర్భంలోనే ఒక విషయం నేను వారి దృష్టికి తీసుకురాదలచాను. Vice-Chancellor ఎన్నిక విషయంలో రాధాకృష్ణన్ కమీషను రిపోర్టులో వున్న సిఫార్సులను మేము చూపించాము. అనేకమంది విద్యావేత్తలు కూడా ఆ నిర్ణయాలనే చేయడం జరిగింది. ఆ నిర్ణయా లన్నిటిలో మంత్రిగారు పాటించినది ఒకటికూడా లేదు. అన్ని నిర్ణయాలనుఅందరూ అంగీకరిస్తున్నారా అనేది కాదు. Senate ఎన్నికలు గురించి చాలా తర్జనభర్జనలు జరిగాయి. రాధాకృష్ణ కమీషను ముందు అనేకమంది విద్యావేత్తలు సాక్ష్యాలు యిచ్చారు. అవి మంత్రిగారు చూసే వుంటారేమో! చూసి వుంటే మళ్ళా చదవమని చెబుతున్నాను. Election గురించి categorical గా చెప్పారు. మన రాధాకృష్ణన్‌గారు ఛాన్సలర్‌గా వున్న Delhi University pattern ను follow అవుతున్నామని చెబుతున్నారు. డాక్టరు రాధాకృష్ణన్‌గారు ఆంధ్రా యూనివర్శిటీలో Vice-Chancellor వుండి పనిచేశారు. బనారసు యూనివర్శిటీలో Vice-Chancellor గా పనిచేశారు. విద్యావేత్తగా అనేక యూనివర్శిటీలలో వుండి అనేక capacity లలో పనిచేస్తూ వచ్చారు. అంత మాత్రంచేత దానిప్రకారం చేస్తున్నారని కాదు.

ఈరోజున ఈ విశ్వవిద్యాలయ చట్టాన్ని ఏ పరిస్థితులలో ప్రవేశపెట్టినారో మనము ప్రధానముగా చూడవలసియున్నది. ఢిల్లీ యూనివర్సిటీ Pattern లో మార్చినామని మంత్రిగారు తెలియజేసినారు. ఈ మార్పు 1952 లో జరిగినది. ఆనాడే విద్యామంత్రిగారు యీ మార్పులను తీసుకొని రావలసినది. పోనీ అప్పుడు తమకు మెజారిటీ లేదని మంత్రివర్గము భావించి యుండినచో 1955 సంవత్సరములో absolute majority తో ప్రభుత్వము వచ్చినప్పుడయినా ఈవిషయము ఎందుకు ఆలోచించలేదో తెలియదు. అప్పుడు Chief Justice of the High Court, Vice-Chancellor గా వుంటే అతనిని ఆ పదవినుంచి తొలగించడానికి amendment తెచ్చినారేగాని ఈ provision అప్పుడు యేమైనా ఆలోచించినారా? అంటే అదికూడ చేయలేదు. అంతే కాకుండా మదరాసు, ఆంధ్ర యూనివర్సిటీలు చాలాకాలమునుండి యేవిధము లయిన చట్టాలను అమలులో పెట్టినవో మనకు తెలుసును. వెంకటేశ్వర యూనివర్సిటీ మొన్ననే వచ్చింది మనకు. శ్రీ రాధాక్రిష్ణ కమిషన్, మదరాసు ఆంధ్ర, బెనారెస్ మరియు ఢిల్లీ యూనివర్సిటీల affairs ను సాకల్యముగా పరిశీలించి కొన్ని రిమార్కు్స పాస్‌చేసినది. ఆ రిపోర్టు చదివితే యిప్పుడు Vice-Chancellor నియామకము ఎన్నిక పద్ధతిపై జరుగడముగురించి గాని, మన యూనివర్సిటీలయొక్క working order గురించి గాని ఒక్క adverse

remark అయినా లేదని తెలుస్తుంది. కాని Delli, Benaras Universities పై కొన్ని adverse remarks వున్నాయని నేను చెప్పియున్నాను. కాని నేను చెప్పిన దానికి మంత్రిగారు అపార్థములు కల్పించారని చెప్పక తప్పదు. బెనారెస్ యూనివర్సిటీ వున్న ప్రస్తుత పరిస్థితులకు బీజాలు అనాడే కలవని మంత్రిగారు చెప్పుతున్నారు. గాని బెనారస్ హిందూ యూనివర్సిటీలోని నేడు వున్న విచారకరమయిన పరిస్థితులు రావడానికి కారణము non-academic elements ఎక్కువగా వుండడమేనని నేను చెప్పుతున్నాను. దీనికి ఆధారముగా రాధాకృష్ణ రిపోర్టులోని కొన్ని portions మంత్రిగారికి చదివి వినిపిస్తాను. ఈ రిపోర్టు అంతా చదువడానికి time లేదు, అందులో యీ విధముగా వున్నది ;

"The constitution and functions of the governing bodies were different from those of the 5 existing Universities. The latter possessed a Senate composed of teaching and lay elements and these are being further organised in faculties and Syndicates. The Syndicate was the executive committee of the Senate and performed administrative and academic functions at Benaras. Administration is vested in the Court, which is the supreme body and is mainly—I request the Minister to note the word 'mainly'—composed of Governors and their representatives and of persons elected by various bodies which, including the Senate ...."

ఈ రిపోర్టువలన మనము ముఖ్యముగా గమనించవలసినది యేమంటె యూనివర్సిటీ అంతా గవర్నరుగారి representations తో nominate చేయ బడిందనే సంగతి విదితమౌతుంది. ఈ representation రాజకీయవేత్తలు. కాబట్టి వారికుండే సహజమయిన స్వార్థము, కుయుక్తులవల్లను ఈ యూనివర్సిటీ affairs యీ విధముగా తయారైంది. అక్కడ election system ను రద్దు చేయడమువల్ల వచ్చిన అనర్థాలు యేమో మీకు చెప్పడానికే ఈ రిపోర్టులోని భాగాలు నేను చదివి వినిపించినాను. మన యూనివర్సిటీలలో కూడ election system రద్దుచేసి nomination పద్ధతిలో Vice-Chancellor నియామకము జరిగితే ఆ యూనివర్శిటీలో యే పరిస్థితులున్నాయో అవే పరిస్థితులు మన విశ్వవిద్యాలయాలకుకూడ రాక తప్పదు. యూనివర్శిటీ దైనందిన వ్యవహారాలలో politcal influences వుండడమే ఆ యూనివర్సిటీ standards పడిపోవడానికి కారణము అవుతున్నదని నేను వేరే చెప్పనవసరములేదు. ఈ రోజు మన విద్యామంత్రి తెచ్చిపెట్టిన నూతన వ్యవస్థద్వారా వచ్చిన వ్యక్తులుకూడ

రాజకీయాలకు లోబడే వుంటారు. ఈ పద్ధతి ముమ్ముందు మన యూనివర్శిటీల యొక్క standards పడిపోవడానికి దారితీయగలదని నేను చెప్పుతున్నాను. మంత్రులు విద్యావేత్తలు గురించి ప్రశంసిస్తూ చెప్పినారు. పోనీ పంచాయితీ బోర్డులనుండి వచ్చినవారు, తదితర ప్రజాసంస్థలనుండి వచ్చిన వ్యక్తులు ఎన్నిక ద్వారా వస్తారా అంటే అదీకూడ లేదు. వారినికూడ Chancellor గారు nominate చేయవలసినదే. ఈ Chancellor గారికి యేమూలనో వున్న గ్రామ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు గురించి ఏమి తెలుస్తుంది. అప్పుడు ప్రభుత్వము recommend చేసిన వారినే Chancellor గారు నియమిస్తారన్న సంగతి అందరకు తెలిసినదే. Are they not giviug scope again to what happened in other Universities, to be repeated in this University on account of nomination system? ఈ బిల్లులోని విషయములు healthy growth of Universities కు యేమాత్రము ఉపకరించకుండా ఆ యూనివర్శిటీ వినాశనానికే తోడ్పడగలదని నేను విశ్వశిస్తున్నాను. లండన్‌లోని కేంబ్రిడ్జి, ఇంకా బూర్జువా, కేపిటలిస్టు దేశాలలోని యూనివర్శిటీలలో గూడ ఎన్నిక పద్ధతిపై ఛాన్సలర్స్, వైస్ ఛాన్సలర్సు నియామకము జరుగుతున్నది. కాని అచ్చట ఇటువంటి పరిస్థితులు రాలేదే. రష్యా విషయమే తీసుకుందాము. అచ్చటి యూనివర్శిటీలలో Scientific inventions ఎక్కువగా జరుగుతున్నాయి కదా? ఈ విషయము ఎవ్వరూ కూడ denownce చేయలేదుకదా? రష్యాలో విద్యామంత్రిగారికి ఎక్కడయినా పోలీసులు కనుపించితే కనుపించవచ్చును. ఈలెఖ్ఖలో మన ముఖ్యమంత్రిగారి బసవద్ద కూడ మనకు పోలీసులు కనుపిస్తారు. ఆ పోలీసులు బహుశః భోజనంకూడ వారితోనేచేస్తున్నారనిఉపన్యాసాల్లో చెప్పుకుంటేచెప్పుకొనవచ్చు. ముఖ్యముగా ఈబిల్లులోఉన్న provisions University కు ఎంతవరకు సహకరిస్తుందా అన్న విషయము ఆలోచించమని నేను మీ అందరిని కోరుచున్నాను. Delhi University లో 1952 లోనే మార్పులు వచ్చినవి. అప్పుడు డాక్టర్ రాధాకృష్ణన్‌గారు Vice-Chanllor గా వుంటూ ఏదో ఒక విధంగా ఆ యూనివర్శిటీను కాపాడుతూ వచ్చినారు. అంతేకాదు. మనము మన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఎన్నో సుసాంప్రదాయాలతో నడపుకుంటున్నాము. ఈ విషయము ప్రభుత్వము గుర్తించికూడ యీ బిల్లు తెచ్చే ముందు పరిశీలించలేదే. తెలంగాణా నాయకులు రంగారెడ్డిగారు, చెన్నారెడ్డిగారు యింకా చాలామంది ఎన్నికపద్ధతి అవసరమని చెప్పుతూనే వున్నారు. ఈ రోజున నేను శ్రీ డి. ఎస్. రెడ్డిగారి గుణగణాలను గురించి ప్రస్తావించ దలచలేదు. ప్రజానీకము, విద్యావేత్తలు nomination పద్ధతి అవసరము

లేదని అంటున్నారు. ఈ బిల్లుపై ఇంత వ్యతిరేకత ఉన్నప్పటికీ ఈ బిల్లు ఏవిధముగా సబబుగా వుంటుందో ఆలోచించమని కోరుచున్నాను.

Mr. Speaker: Now, we shall adjourn the House. We shall meet at Half past Eight tomorrow morning and if all the three Bills are not over by 1.30 p.m., we shall have a meeting tomorrow afternoon also from 3 p.m. to 6p.m.

The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 29th November, 1958.